మీరు మెట్రిక్యులేట్‌లు-
కాదా! కానిచో
మెట్రిక్యులేషన్ S.S.L.C. పరీక్షలకు
క్లాసుల్లోను, పోస్టువ్వారాను, గ్యారంటీ పాం
డుక్రింద ప్రత్యేక శిక్షణ నొసంగబడును.
ఇంటివరకు ఏమియవసరము లేదు.
ప్రిన్సిపాల్,
సెంట్రలు స్టూటోరియల్ కాలేజి,
అరండలుపేట, గుంటూరు.

ఆంధ్రపత్రిక.

DON'T LET YOUR MONEY IDLE
Invest in
TRADERS'
INVESTMENT TRUST
Most paying proposition
Write for particulars:
SARUPCHAND & Co., LTD.
P. B. No. 1255, Bombay.

The Andhra Patrika, Madras. } Regd. No: 1118. Vol 32. THURSDAY. 26th July, 1945. No. 98. వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.

జపాన్ భూభాగంమీద రెండువేలవిమానాల భీకరదాడి

పారిశ్రామిక కేంద్రాల విధ్వంసం

కుచే, ఒసాకామీద నాలుగువేల టన్నుల బాంబులు

అంతిమ విజృంభణకు మిత్రసేనల విపుల సన్నాహాలు

లండన్, జూలై 24: 600 గాలికోట విమానాలతో సహా మొత్తంమీద 2000 మిత్రవిమానాలు నేడు ఉదయం నుండి మధ్యాహ్నానంతరకు కొచే ఒకయామా, నగోయా, ఒసాకా పారిశ్రామిక లక్ష్యాలపై తీవ్రంగా దాడులు జరిపాయని జపాన్ వార్తాసంఘం చెబుతోంది.

విమానవాహక నౌకలనుండి వెళ్లిన విమానాలు యీ దాడులు జరిపాయనియు బ్రిటిష్ నౌకలు విమానాలుకూడా పాల్గొన్నవనియు రాయిటర్ ప్రత్యేక విలేఖరి తెలుపుచున్నాడు. బ్రిటిష్ విమానాలు యింత గొప్పదాడి జపానుమీద యిదివర కెన్నడూ జరిపియుండలేదు.

జపాను నడిగడ్డపై యీ దినం జాపాపు 4000 టన్నుల బాంబులు వర్షింపబడెను. వానిలో 500 పౌనుల బాంబులు మొదలుకొని రెండుటన్నుల బాంబుల వరకు యుండినవి. పోరాట విమానాలు సహకారం లేక యే మిత్ర విమానాలు సుమారు 10 విమానోత్పత్తి ఫ్యాక్టరీలపై దెబ్బతీశాయి. ఒక నెల రోజుల అనంతరం గాలికోట విమానాల పగటివేళ దాడివెడలడం ఇదియే మొదటిసారి. ఈ దాడులలో 5 అమెరికన్ గాలికోట విమానాలు నష్టమైనవి.

వగానేయున్నప్పటికీ వారు విసురుపుట్టించే దాడులను మాత్రమే సాగింపగల్గుదురని ఎంచబడుచున్నది. (రాయిటరు)

చైనాలో పోరాటం

చుంకింగ్, జూలై 24: క్యాంటన్ హాంకాంగ్ రైలుమార్గానికి తూర్పుగా జపాను బలాలు ప్రారంభించిన కొత్త దాడులను చైనావారు హునాన్ రాజధాని పట్టణమైన కాంగ్షాకు తూర్పుదిశలో గల ఇయాంగ్, వాంగ్‌పై అనే రెండు పట్టణాలవద్ద అటకాయించారు. క్వాంగ్సీ రాష్ట్రమున కాంచో అనుచోట అమెరికనులు నిర్మించిన విమానస్థావరమును జపానువారు వదులుకొని నాంచాంగ్‌వద్ద గల తమ పెద్దసైన్యంతో చేరుకోటానికి ఉత్తర దిశగా కౌన్‌నది వెంబడి వెళ్లారు. వారు వానాన్ అనే చిన్నపట్టణాన్ని పట్టుకొని కాంబోకు 8 మైళ్లు ఉత్తరానగల పైహోపై పు ముందుకు సాగుతున్నారు.

క్వాంగ్సీరాష్ట్రంలో క్వీలిన్ ఉత్తరాన ఒక కీలకమైన ఉన్నత ప్రదేశమును చైనావారు తిరిగి ఆక్రమించుకున్నారు.

'ఆనాడు క్రిప్స్, ఈనాడు వేవెల్ తమమాటలను తామే దిగమింగారు'

సిమ్లా సభ భగ్నతను గురించి బందరులో పట్టాభిగారి ఉపన్యాసం

దేశాయి-లియాఖత్ ఒడంబడిక అంతర్యం: వేవెల్ సాహసించి మార్పు చేసినందుకు ప్రశంస

మచిలీపట్నం, జూలై 23: స్థానిక పట్టణ కాంగ్రెస్ సమితి యాజమాన్యంకింద నిన్న సాయంత్రం జరిగిన బహిరంగ సమావేశంలో కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యులు డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు సిమ్లాసభ వైఫల్యాన్నిగురించి. గత 25 సంవత్సరాలలో జరిగిన సత్యాగ్రహోద్యమ ఫలితాలను గురించి ఉపన్యసించారు. కేంద్రశాసన సభ్యులు, విశాఖపట్టణ వాస్తవ్యులు అయిన దిగుమర్తి రామస్వామిగారు అధ్యక్షత వహించారు.

డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు తమ ఉపన్యాసంలో ఇలా తెలియజేశారు:

"సిమ్లా సభ ప్రాధాన్యాన్ని తెలుసుకోడానికి పాతచరిత్రను జాగ్రత్తగా పరిశీలించడం అవసరం. 1942 ఆగస్టు తీర్మానాన్ని అనుసరించి కాంగ్రెసు ఆధ్వర్యం కింద దేశంలో నాల్గవ సత్యాగ్రహోద్యమం ప్రారంభం కావలసింది. అఖిలభారత జాతీయసంస్థ అయిన కాంగ్రెసు ప్రథమ సత్యాగ్రహోద్యమాన్ని 1920 లో ప్రారంభించినది. అది మనదేశానికి 1921 లో వేల్స్ రాకుమారుని రాక సందర్భంలో జరిగింది. రెండవ సత్యాగ్రహోద్యమ ఫలితంగా 1930-31 లో గాంధి-ఇర్విన్ ఒడంబడిక లభ్యమైంది. ప్రస్తుత యుద్ధ కృషి విషయంలో ప్రజల వాక్ స్వాతంత్ర్య స్థాపనకై జరిగిన వ్యక్తి సత్యాగ్రహోద్యమం మూడవది. 1942 ఆగస్టుతీర్మానాన్ని అనుసరించి నాల్గవ సత్యాగ్రహం సాగించాలని కాంగ్రెస్ అనుకున్నది.

ఫలితములు

ఇప్పటివరకు జరిగిన ఈ ఉద్యమాల ఫలితా లేమిటో ఆలోచిద్దాము. అప్పటి వైస్రాయి లార్డ్ రీడింగ్‌కు మహాత్మా గాంధికి మధ్య సంభాషణలకు దోహదం చేయగలిగింది కౌబట్టి 1921 నాటి ఉద్యమం జయప్రదమైందనే చెప్పాలి. కాని ఆనాటి వైస్రాయి-గాంధి సంభాషణలు ఆలీ సోదరుల విడుదల సమస్య కారణంగా భగ్నమైనవి. రెండవపారి జరిగిన ఉప్పు సత్యాగ్రహం కన్నీ లేని విజయం. 1931 లో తిరిగి పోలీసు జులుమును ప్రయోగించడం ద్వారా ఉప్పుసత్యాగ్రహ విజయాన్ని భగ్నపరచడానికి బ్రిటిషు నిరంకుశప్రభుత్వం ప్రయత్నించింది. కాంగ్రెస్‌ను అణచివేశామనే నమ్మకం కుదరగానే, వైస్రాయి లార్డ్ వెల్లింగ్టన్ కేంద్రశాసన సభకు ఎన్నికలు జరిపాడు. ఆ ఎన్నికలలో కాంగ్రెస్‌కు అఖండవిజయం చేకూరింది. పాపం, లార్డు వెల్లింగ్టన్‌కు తీరని ఆశాభంగం కలిగింది. 1937 లో జరిగిన వివిధరాష్ట్ర శాసనసభల ఎన్నికలు కాంగ్రెస్ బలాన్ని మరీ గృపపరిచినవి. 1939 లో ఈ ప్రపంచ మహాసంగ్రామం ప్రారంభమైన తర్వాత వ్యక్తి సత్యాగ్రహోద్యమం కాంగ్రెస్ సాగించింది. ఆ ఉద్యమ ఫలితంగానే భారతదేశానికి సర్ స్టాఫర్డ్‌క్రిప్స్ రావడం జరిగింది. అతని రాయబారం వైఫల్యమే నాల్గవ సత్యాగ్రహోద్యమానికి దారితీసింది. రానున్న ఉద్యమాన్ని ఉహించిన కారణంచేతనే, సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ఢిల్లీలో సర్ హెన్రీ గిడ్నీతోనూ, కరాచీలో అల్లాబక్స్‌తోనూ, భారతదేశం ఇదివరకెన్నడూ కనివిని ఎరుగని ఘోరణిలో చండ ప్రచండంగా ప్రభుత్వం జులుము సాగిస్తుంది సుమా అని హెచ్చరిక చేయడం జరిగింది. ఆ హెచ్చరికే, ఆ జ్యోతిషమే నిజమైంది. ప్రజా ఉద్యమం తప్పని సరిగా సాగించవలసిన పరిస్థితి ఏర్పడింది.

అధికారుల వైఖరి

తమ పాలితికి బ్రహ్మరథసారిగా పరిణమించిన కాంగ్రెసును అణచివేయాలనే సంకల్పం బ్రిటిష్ ప్రభుత్వానికి కలిగింది. లిన్లిత్‌గో, అమెరీ, చర్చిల్ ప్రభృతులు కాంగ్రెస్‌తో రాజీ అన్న మాట తమకు పనికిరాదని పదేపదే ప్రకటించారు. కాంగ్రెస్ హైకమాండు అంటరానిదనీ, దాని గాలి అయినా సోకకూడదనీ, తమ దరిదాపులలో కైనా దాన్ని రానివ్వకూడదనీ. దానితో ముచ్చటించకూడదనీ, దాని ముఖమైనా చూడకూడదనీ, అది అక్రమసంఘమనీ అన్నారు. నిర్జీవులై, నిస్తేజులై కారాగారాలలో వున్న కాంగ్రెస్ నాయకుల ప్రస్తుతానే ప్రజలు పెట్టుకోనక్కరలేదని ప్రభుత్వం కోరింది. యూనివర్సిటీలలో విద్యనభ్యసిస్తున్నవారు, యువకులు, విడుదలై వున్న ఖైదీలు, అరెస్టుకాని కాంగ్రెస్ వారు భారతరాజ్యాంగ సమస్యలవిషయమై నవ్య దృక్పథంలో ఆలోచించవలసిందని ఉద్బోధించింది. స్వీట్జర్లాండు, అమెరికా రాజ్యాంగవిధానాలను మతలబీలుగా పెట్టుకోవలసిందని సలహా ఇచ్చింది. ఇదంతా చాలక, గత నేరాలకూ, అసహ్యప్రవర్తనకూ కాంగ్రెస్ హైకమాండ్ క్షమాపణ చెప్పకోవాలనీ, ప్రస్తుతం యుద్ధకృషికి సహాయపడతామని వాగ్దానం చేయ్యాలనీ భవిష్యత్ సత్ప్రవర్తనవిషయమై హామీ

(2 వ పేజీ చూడుడు)

ఈజిప్టు మాజీప్రధాని హత్య

ముద్దాయికి మరణదండన

కైరో, జులై 24: ఫిబ్రవరిలో ఈజిప్టు అక్షరాజ్యాలపై యుద్ధం ప్రకటించినప్పుడు అప్పటి ప్రధాని మంత్రిఅయిన అహ్మద్ మెహర్ పాషాను కాల్చివేసిన నేరానికి మాగ్మద్ ఇస్సవానీ అనే వానికి మిలిటరీ కోర్టువారు మరణదండన విధించారు.

మాగ్మద్ ఇస్సవానీ 26 ఏళ్ళవాడు. లాయరు. తాను మెహర్ పాషాను కాల్చినట్లు అతడు ఒప్పుకొన్నాడు.

ఈ శిక్ష విధించడంతో ఒక కొత్త సమస్య వచ్చింది. నేరస్థుని తరపు వకీలు అన్నాడు.

ఏమంటే-ఈశిక్షను ఈజిప్టు మిలిటరీ గవర్నర్ ఖాయంచేయాలి. నూక్రాషీ పాషా ఇప్పుడు మిలిటరీ గవర్నర్. విచారణ సందర్భంలో అతడు సాక్ష్యం ఇచ్చాడు. ఒక కేసులో సాక్ష్యం ఇచ్చినవాడు అదే కేసులో తీర్పరిగా ఉండరాదు. కనుక ఈ శిక్షను ఖాయపరచడానికి ఆతనికి అధికారంలేదు.

జపాన్ సామన్ దీవులలోని దక్షిణ బొగెయిన్‌విల్లే దీవియందు జపాన్ సైనికులు ఆస్ట్రేలియన్ సైనికులశ్రేణి మధ్యనుండి రహస్యంగా చొచ్చుకొని పోయారని వార్త తెలుపబడుచున్నది; ఈ కారణంచేత ఆస్ట్రేలియన్ మూడవ డివిజనుకు సహాయ్యపడుచున్న ఫిరంగులను మివోనేదికి వెనుక 6 మైళ్ల లోనుండే జపాన్ స్థావరంమీదికి మసవారు త్రిప్పవలసి వచ్చిందని యీ ప్రకటన తెలియజేస్తున్నది. రహస్యంగా చొచ్చుకొని రాగల్గిన యీ శత్రుసైనికుల సంఖ్య ఎక్కువగా లేదు.

సాలమన్సులో రహస్య పురోగమనం

మెల్బోర్న్, జూలై 24: సాలమన్ దీవులలోని దక్షిణ బొగెయిన్‌విల్లే దీవియందు జపాన్ సైనికులు ఆస్ట్రేలియన్ సైనికులశ్రేణి మధ్యనుండి రహస్యంగా చొచ్చుకొని పోయారని వార్త తెలుపబడుచున్నది; ఈ కారణంచేత ఆస్ట్రేలియన్ మూడవ డివిజనుకు సహాయ్యపడుచున్న ఫిరంగులను మివోనేదికి వెనుక 6 మైళ్ల లోనుండే జపాన్ స్థావరంమీదికి మసవారు త్రిప్పవలసి వచ్చిందని యీ ప్రకటన తెలియజేస్తున్నది. రహస్యంగా చొచ్చుకొని రాగల్గిన యీ శత్రుసైనికుల సంఖ్య ఎక్కువ

పిగూయోమాస్ యుద్ధం భీకరంగా సాగుచున్నది

1300 మందికిపైగా శత్రుసైనికులు హతులైనారు

క్యాండి, జూలై 24: 60 గంటలుగా సాగుతున్న పిగూయోమాస్ యుద్ధం గత 24 గంటలలో అతి భీకరంగా జరిగి సాయంత్రానికి సుముఖమైన ఫలితాలు తెలియపరచిందని ఏ. పి. ఐ. యుద్ధ విలేఖరి తెలుపుచున్నాడు. ఉగ్రతలో యీ పోరాటం యింతకుపూర్వం టిడ్డిం యింఫాల్ రోడులోను విక్టోరియా చుట్టుప్రదేశమందును జరిగిన పోరాటాలను పోలియున్నది. మిత్రబలాల కత్తెరబోనునందు చిక్కుకొన్న తమసేనలలో కొద్దిభాగాన్నిమాత్రమే జపానువారు తప్పించగలిగారు. ఈ విషయాన్ని బట్టి ఆలోచిస్తే పిగూయోమాస్ యుద్ధం జపానువారికి మిక్కిలి నష్టదాయకముగా నుండెనని అనవలెను. జపానువారు యీరీతిని ఒకచోట చేరి ముఖాముఖిగా మిత్రసేనలతో పోరాడడం ఉపకారం చేసినట్లు అయినది. ఏలనగా పిగూయోమాస్ కొండ ప్రదేశమునందు దాగుకొని యుండిన శత్రుబలాలను వెదకి కొద్దికొద్దిగా వాటిని హతమార్చడం చాలా కష్టకార్యంగా నుండెను. ఇపుడు శత్రుబలాలు ఎగురుపడి పోరాడినందున మిత్రసేనలపని సులభమైనది. పిగుయోమాస్ ప్రాంతానుండే సర్వశత్రుబలాలను పూర్తిగా నిశ్శేషం గావించడం కొద్దిరోజులు పట్టవచ్చును.

1000 మంది జపాన్ సైనికులు తప్పుకున్నారు

సుమారు వెయ్యిమంది జపాన్ సైనికులును, వారిసేనాని మేజరు జనరలు కోబాయును సిట్టాంగ్ నది తూర్పుభాగానికి తప్పించుకొని పోయారని ఏ. పి. ఐ విలేఖరి వ్రాస్తున్నాడు. జనరలు కోబాను పట్టుకోవాలని నిన్న మిత్రబలాలు నాలాచోట్ల పొంచియుండినవి. కాని అతడు చిక్కలేదు. పిగూయోమాస్ ప్రాంతాన కత్తెరబోనులో చిక్కుకొన్న మొత్తం 9000 మంది శత్రుసైనికులలో 2500 మంది యింకా అక్కడే ఉన్నారు. తప్పించుకొన్న 1000 మంది పోరు నిమిత్తమై వారు నష్టమైయుండవలెను. 2000 పైగా జపాన్ సైనికుల శవాలు లెక్కింపబడినవి.

'ఫ్రాన్సుకు మార్షల్ పెటావల్ల కలిగినంత హాని మరిఎవరివల్లా కలుగలేదు'

ఫ్రెంచి మాజీ ప్రధాని పాల్ రేనాడ్ సాక్ష్యం

పారిస్, జూలై 24: యుద్ధం రావడానికి చాలా పూర్వమే ఫ్రాన్సు ఉత్తర సరిహద్దును బలపర్చుకోవాలని మార్షల్, ఫాచ్, జనరల్ వేగాండ్ చెప్పినదానికి మార్షల్ పెటా ప్రాతికూల్యం వహించాడని 1940 లో ఫ్రెంచి ప్రధానిగాఉన్న పాల్ రేనాడ్ నేడు పెటా విచారణ సందర్భంలో సాక్ష్యమిస్తూ చెప్పుకొచ్చాడు.

మార్షల్ పెటాను 1934 ఫిబ్రవరినుంచీ పదవీ వ్యామోహం పట్టుకొని పీడిస్తూ ఉండి ఉండాలనిపిస్తోందనీ, యుద్ధమంత్రి పదోదాల్లో పెటా ఉత్తర సరిహద్దున గణనకురాని పనులు మాత్రమే చేశాడనీ కూడా రేనాడ్ అన్నాడు.

మార్షల్ పెటా, జనరల్ వేగాండ్ దేశభక్తులని తాను నమ్మాననీ, అజేతాలూ, ఫ్రెంచి ప్రజలూ పొరపడ్డారనీ కూడా రేనాడ్ అన్నాడు.

నేడు విచారణ రెండవరోజు. విచారణ ప్రారంభం అవడానికిముందు తనమీద వచ్చిన ఆరోపణలకు సమాధానంగా మార్షల్ పెటా ఒక వాఙ్మూలం ఇచ్చాడు.

మార్షల్ పెటా దేశభద్రతకు భంగకరంగా కుట్రచేశాడనీ, శత్రువుకు తోడ్పడ్డాడనీ ఆరోపణలు.

తనను శిక్షించడంవల్ల ఒక అమాయక వ్యక్తిని శిక్షించడమే అవుతుందనీ, ఆరోజుల్లో తాను ప్రతిరోజూ చావుకు తెగించి శత్రువుతో పోరాడానని మార్షల్ పెటా వాఙ్మూలంలో తెలిపాడు.

మార్షల్ పెటా వాఙ్మూలం ఇవ్వడమయిన తర్వాతనే రేనాడ్ సాక్ష్యం ఇవ్వడం ప్రారంభమయింది.

రేనాడ్ పెటా దేశద్రోహిఅని స్పష్టంగా అన్నాడు. విడిసంధి చేసుకోరాదని ఫ్రాన్సు ఇంగ్లాండులకు ఒడంబడిక ఉన్న విషయం పెటాకు తెలుసుననీ అయినా అతడు వేగాండ్‌తో కలిసి జర్మనీతో విడి సంధిచేసుకొన్నాడనీ, జరిగినదాన్నిబట్టి చూస్తే ఏదో కుట్రజరిగిందన్నది వాస్తవంగా కనపడుతుందనీ రేనాడ్ అన్నాడు.

మార్షల్ పెటాన్ ప్రభుత్వాధిపతిగానే ముట్టడించుట చేసింది ప్రజాస్వామ్యాన్ని రద్దుచేయడమనీ పార్లమెంటు మనుగడ లేకపోవడంవల్లనే ఫ్రాన్సు పీడిపోయిందనీ, ఫ్రాన్సుకు పెటావల్ల కలిగినంత హాని ఎవరివల్లనూ కలుగలేదనీ కూడా రేనాడ్ అన్నాడు.

తాత్కాలిక ప్రభుత్వములో ముస్లింస్థానాలు

ఆజాద్ అభయము

ముస్లింలీగు అసంగీకారము

కలకత్తా, జూలై 24: కాంగ్రెసు అధ్యక్షులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఈనాడు సిమ్లా సమావేశ సమయములో ముస్లిం లీగు ప్రాతికూల్య నివారణకోసము చేసిన ప్రయత్నాలను వివరించినాడు.

వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కవున్సిలోకు ముసల్మానులకు ఉద్దేశించిన స్థానాలలో రెండు స్థానాలకు జాతీయవాదులుగా ఉండి అటు ముస్లింలీగుతోనూ ఇటు కాంగ్రెసుతోనూ సంబంధములేని ఇద్దరు ముసల్మానులను పేర్కొనడానికి ముస్లింలీగువారు అంగీకరించేట్లయితే కాంగ్రెసు ముసల్మానులను సభ్యులనుగా పెట్టమని కోరనని ఆజాద్ ముస్లింలీగువారికి తెలియజేశానాడు. ఈవిషయము కాంగ్రెసువర్కింగ్ కమిటీవారితో ఆలోచించడానికి అవకాశము లేకపోయినందువల్ల స్వంత జవాబుదారీతో ముస్లింలీగువారికి ఆజాద్ చెప్పినాడు. ముస్లింలీగువారు అంగీకరించేట్లయితే కాంగ్రెసువారున్నూ అందుకు ఒప్పుకొనేట్లు ప్రార్థేయపడవలెననుకొన్నాడు. కాని దానికినీ ముస్లింలీగువారు ఒప్పుకోలేదు.

జాతీయవీరుల సంస్మరణ

ఆగస్టు 9 ఉత్సవాలు : ఆజాద్ సూచనలు

నిర్మాణకార్యక్రమ ప్రాధాన్యం గురించి రాష్ట్రపతి ప్రకటన

కలకత్తా, జులై 24: ఆగస్టు 9-వ తేదీ ఉత్సవములను తగినట్లుగా జరుపవలెననిన్నీ, ఆ తేదీ అనంతర వారమంతటిని నిర్మాణ కార్యక్రమమునకు వినియోగింపవలసినదనిన్నీ కాంగ్రెస్ వారులను కోరుచు కాంగ్రెసు మహాసభాధ్యక్షులు మౌలానా అబుల్ కలమ్ అజాద్ గారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు: ఆగస్టు 9 తేదీని ప్రారంభమగు వారము వివిధ రాష్ట్రములలో జాతీయ వారముగా ప్రకటింపబడినది. ఈ సందర్భమున యావద్భారత దేశము నందలి కాంగ్రెసు వారులకు ఈ క్రింది సలహా లొసంగుచున్నాను. ఆదినము యొక్క పవిత్రతకు భంగము కలిగించు మాటలుగాని, పనులుగాని యెంతమాత్రము పనికిరావు. సందడి కేకలతో కూడిన ప్రదర్శనములును, వాగాడంబరమును దేశమునకై ప్రాణముల నర్పించిన ధీరులకు అవమానకరముగా వుండును. ఏ ఆశయమునకై వారు మరణించిరో ఆ యాశయసిద్ధికై కృషిచేయు టొక్కటే వారికి మనము కృతజ్ఞతా పూర్వకవందనము లర్పించుటకు మార్గము. తగిన కట్టుదిట్టములు, క్రమశిక్షణము లేకపోవుటయే మన జాతీయ పోరాటములో గొప్పలోపము, దౌర్బల్యము. ఈ దౌర్బల్యము నధిగమించుటకు మనము కంకణము కట్టుకొనవలెను. మారిన ఈ నాటి పరిస్థితులలో క్రమశిక్షణము కల భారత స్వాతంత్ర్య యోధులమగుటకు నిర్మాణ కార్యక్రమము తప్ప వేరుమార్గము లేదు. కనుక నిర్మాణకార్యక్రమముద్వారా మనం మన ప్రజలను పునరుద్ధరించి, మన బలమును కలియదీసికొనవలెను.

ఆగస్టు 9 తేదీని తగినట్లుగా అర్థమైనట్లుగా జరుపవలెనని యావద్భారత దేశము నందలి కాంగ్రెస్ వారులను నేను కోరుచున్నాను. మాటలలోగాని, చేతలలోగాని అమితత్వము పనికిరాదు. స్వాతంత్ర్యముపొంద మనజాతి కృతనిశ్చయమైయున్నదను విషయమును గంభీరంగా, క్రమమైనపద్ధతిలో మనము వ్యక్తముచేయవలెను. బహిరంగసభలపై నిషేధములులేని తావుల లో, దేశమునకు మనము గావించిన ప్రతిజ్ఞను మరలగైకొనుటకై సాయంత్రం 6 గంటలవేళ సభలు జరుపవలెను. ఇట్టి నిషేధములున్న తావుల్లో ఆ సమయముననే స్వంత యిండ్లలో సభలు జరుపవలెను. సభాధ్యక్షుడు తప్ప మరెవ్వరు ఉపన్యాసములు గావింపరాదు. సభాధ్యక్షుడుశాంతియుతేమును, దౌర్జన్య విరహితేమును మన ఉద్యమముయొక్క స్వరూపమును స్పష్టముగా వివరింపవలెను. నిర్మాణకార్యక్రమముయొక్క ప్రాముఖ్యమును స్పష్టము చేయవలెను. అంతట సభాసదులు గత మూడు మాసములలో మనలను వీడి వీరస్వర్గము నలంకరించినవారి జ్ఞాపకార్థమై రెండు నిమిషములు నిశ్శబ్దముగా నిలుచుండవలెను. అనంతరము సభాసదులు చిందరవందరగా కాకుండ క్రమమైనపద్ధతిలో, గాంభీర్య భావముతో సమ్మిళితమైన మౌనంతో వెళ్లిపోవలెను. ఆవారము నంటటిని నిర్మాణ కార్యక్రమమునకు వినియోగింపవలెను. (అ. ప్రె.)

కైజర్ - ఇ - హింద్
ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
హెడ్ ఆఫీసు: బొంబాయి.
అనుమతి పొందిన మూలధనము : రు 25,00,000
జారీచేయబడి చందాచేయబడిన మూలధనము రు 18,89,500
చెల్లించబడిన మూలధనము : రు 10,00,000
జీవితము - అగ్ని - నౌకా - మోటారు
ఇంకా ఇతరశాఖలలో వ్యాపారము చేయును.
ముఖ్యమగు పట్టణము లన్నిటిలోను పలుకుబడి గలిగి దురుకైన ఎజంట్లును, స్పెషల్ ఏజంట్లును కావలెను. నిజముగా సమర్థులను వారికి ఆకర్షణీయ మగు మరతు లివ్వబడును. వివరముల కీక్రిందివారికి వ్రాయగోరెదము.
సి. పి. షా,
బ్రాంచి మేనేజరు,
7, ఎంబుక్టెట్టి స్ట్రీట్, బి. టి. మదరాసు.

గాంధిజీతో ప్రకాశంగారు

వర్ధా, జూలై 24: ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘం అధ్యక్షులు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారున్నూ, తెన్నేటి విశ్వనాథంగారున్నూ నేడుదయం ఇక్కడికి వచ్చినారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, నిర్మాణ కార్యక్రమం, ఆంధ్రదేశంలో కస్తూరి బా నిధి వినియోగం గురించి గాంధిజీతో చర్చించినారు.

జాబ్‌కో ఫౌంటింక్

చాలమంది మంచి సిరాను తయారు చేయాలని ప్రయత్నించారు. ఇంకా ప్రయత్నిస్తున్నారు. అయితే మేము యీ సిరాను 8 దేశాల్లో క్రితమే సృష్టించాము. దాని నాణ్యం మీకలవాటైపోయింది.
అదొక సదుపాయము
జయ భారత సంస్థ పెన్సీ, మల్లేశ్వరం, బెంగుళూరు.

కావలెను

మద్రాసు ప్రెసిడెన్సీలో సబ్ ఆఫీసుల యెస్టాబ్లిషుమెంట్లకు మెట్రికులు, నాన్ మెట్రికులు కావలెను. వివరములకు:-The Indo-Finance& Transportation Corporation, Delhi

అమ్మకము

భీమవరంతాలూకా శృంగవృక్షంలో పనిచేయుచున్న రామకృష్ణా రైసు మిల్ పూర్తిసామాన, షెడ్డుతోసహా అమ్మివేయబడును.

2. చేతి పేపరు బ్లేజింగు మిషన్ జెమ్మి, సైజు మంచి ఆర్డరులో యున్నది అమ్మివేయబడును. వివరములకు:

జంపన జానకిరామరాజు,
శివరావుపేట, భీమవరం.

టెండరు నోటీసు

మద్రాసు కార్పొరేషను

ట్రిప్లికేన్, 35 వ డివిజనునందలి గజపతి లాలాపేటలో బికారులకు నివేశనము నిర్మించుటకుగాను షెంకర్లు కమీషనరుగారిచే తే 3-8-45 శుక్రవారం సాయంత్రం 3 గంటలవరకును తీసికొనబడును.

టెంకరు ఫారములు, స్పెసిఫికేషనులు, ప్లాన్లువగైరా సెట్టు 1కి రు 5 లు చెల్లించి కార్పొరేషను ఇంజనీరుగారివద్దనుంచి పొందవచ్చును.

బయానాగ్రింద రు 250 లు కార్పొరేషను ట్రెజరీలో చెల్లించి సదరు రసీదును ప్రతి టెంకరుతోను పంపవలెను. టెండర్లు తెరచునపుడు ఎట్టి రొక్కముగాని, చెక్కుగాని, ఆడ్జస్టుమెంటుగాని ఒప్పుకొనబడదు.

ఇతరమైన వివరములు ఏవిగాని మద్రాసు కార్పొరేషను ఇంజనీరుగారివద్దనుంచి పొందవచ్చును.

రిప్పన్ బిల్డింగ్సు 28-7-45 } జె.పి.యల్. మెనాయ్ కమీషనరు.

పుట్టు గ్రుడ్డికి తప్ప

సిల్వర్ ఐడ్రాప్సు (రిజిస్టర్డు)

అన్నిరకముల కంటిజబ్బులకును అమృతమగు మందు. కండ్లకలక, మెయోషియా కంటిలోపువ్వు, కరాటిటిస్. చత్వారము. మెద్యులా, పర్సులెంట్ మొదలైన వాటినన్నిటిని నూటికి నూరు నయముచేయును. సాధారణ పటుత్వము గలది. చిన్నది రు. 2/4-లు, పెద్దది రు. 4/-. ప్రత్యేక పటుత్వముకలది రు. 10/-. పోస్టేజి అదనము. ప్రతిచోటను ఏజంట్లుకావలెను.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: 2 (2-57)
J. GRANDSON & CO., (A. P.)
Head Office:—Amritsar,

కడుపు నొప్పికి గురిగాకుము

కడుపునొప్పిచే బాధపడుచున్న యెడల, అధిక పుళుపుచే ఆ బాధ మిక్కుటమగు వరకు ఆలసింపక తక్షణమే నివారించుము.

మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరును సేవించుడు

ఈ పౌడరు కడుపునొప్పిని పోగొట్టి, అన్నాశయమందలి పులుపును, పుండును రూపుమాపును. ఇది నాలుగు విధములుగా పనిచేయును. (1) ఎక్కువగా నున్న పులుపును హరించును (2) గాలిని, పిత్తమును పోగొట్టును. (3) మంటబెట్టెడి కడుపులోని పలిభాగమును ఉపశమింపచేసి, పూర్తిగా నయముచేయును. (4) జీర్ణశక్తిని తగ్గించు విష బీజములను నిర్మూలించును. ఈ మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్ వైద్యశాస్త్ర నిపుణులచే ఆమోదించబడి పేరొందినది.

సీసాలలోను మరియు ప్రత్యేకముగా చుట్టియుంచబడిన మోతాదు పొట్లములు గల అట్టపెట్టెలలోను దొరకును.

హెచ్చరిక!

చౌకరకపు మందులను కొనకుము. ప్రతి ప్యాకెట్ మీద నుండు బ్లేడ్ మార్కు యున్నూ, ఆలెక్సి మెక్లీన్ సంతకమును గమనించుము.

PREPARED ACCORDING TO A SPECIALLY SELECTED FORMULA
MACLEAN Brand Stomach Powder
MORE IS ALWAYS MACLEAN BRAND THE BEST
Alex. C. Maclean



చాకలి మళ్లీ పాడు చేశాడు!

—అన్నిటికీ ధరలు మండిపోతున్నయి

మరి యీ విధంగా వాడిని చేయటం సాగనిచ్చారా, మీ యిల్లు గుల్లచేస్తాడు. బాగా ఆలోచించండి — యిప్పటి ధరలతో — వాడు చింపే బట్టలను మరల కొనాలంటే ఎంత అవుతుందో! బట్టలు చెడగొట్టటానికి వాడు అవలంభించే పద్ధతులను యిక మీదను సాగనిస్తూకూడదండీ. అవి కేవలం మనకు నష్టమైనవి — యిప్పుడు ఆ పద్ధతులు అనవసరంటాను. ఎందుచేతనంటారా— సన్‌లైటు "సబ్బు-రక్షణ" విధానంతో దుస్తులను చాలాబాగా వుండేటట్లు వుతుక్కొన వచ్చును. ఇది చాల సులువైన మార్గం — బండకేసి బాదటం, గట్టిగాకొట్టటం — యిటువంటివేమీ అక్కరలేదు. సన్‌లైటుయొక్క స్వతసిద్ధమైన నురుగు బట్టల మురికిని లోలగించి, చాకలాడికంటె యెక్కువ తెల్లగాను, శుభ్రంగాను చేస్తుంది — పైగా ఒక్కసూలు పోగుకూడా చెడగొట్టదు. ఈ స్వల్ప విషయములను మీ పని మనిషికి బోధపరచి, అన్ని దుస్తులు ఇంటివద్ద సన్‌లైటుతో వుతుక్కోటంవల్ల చక్కగా బట్టలను చాల కాలము మన్నునట్లు చేసుకొని డబ్బుకూడా ఆదాచేసుకుంటూ వుండవచ్చు.

మీ పనివాడికి సన్‌లైటు "సబ్బు-రక్షణ" విధము నేర్పండి



1. గుడ్డలను బాగా తడపండి. 2. తరువాత సబ్బు బట్టపట్టించండి. మరీ మురికిగావున్నచోట సన్‌లైటు బాగానట్టించవలెను. 3. సబ్బు బట్టలకు బాగా అంటనివ్వండి. రాతికేసిగాని కఱ్ఱతోగాని బాదవద్దు. సన్‌లైటుయొక్క స్వతసిద్ధమైన నురుగు మురికి సంతలిని పడ్రమునుండి పడల్చును. 4. మురికి అంతయు పోయేదట్టు బట్టలను బాగా వుసమండి, బాగా మురికిగావున్న బట్టకు ఇంకొకసారి సబ్బు పట్టించుట అవసరము.

సన్‌లైటు సబ్బు బట్టలను కాపాడును

D 70-140 TL LEVER BROTHERS (INDIA) LIMITED

గుడిసె తగలబెట్టిన నేరం

ముద్దాయిల విడుదల

కర్నూలు, జూలై 22: నంద్యాల తాలూకా లింగాపురం గ్రామతలారి వెంకటన్న గుడిసెకు ఆ గ్రామస్థులు తెలుగు మహానంది, బోయి చిన్నవీరణ్ణ అనువారు యిద్దరు నిప్పుపెట్టినందున గుడిసెకాలి రు. 200 ల నష్టం తలారికి కలిగిందని ఐ. పి. సి. 436 సెక్షన్ ప్రకారం పెట్టిన కేసు జిల్లా సెషన్సు జడ్జి ఆర్. శివరామకృష్ణన్ గారు విచారించి 20 న తీర్పుచెప్పుతూ ముద్దాయిలు ఇద్దరును నిర్దోషులని విడిచి వేశారు.

ప్రాసిక్యూషన్ వారు యీ విషయంగా నేరారోపణ కావించినారు: తలారి వెంకటన్నకున్న, రెండో ముద్దాయి బోయి చిన్నవీరణ్ణకున్న వైరము యీనాటిది కాదు, 1939 నుంచి ఉన్నది. 1944 ప్రారంభంలో ఒకటో ముద్దాయి తెలుగు మహానంది తలారిగా పనిచేసినపుడు నారాయణపురం గ్రామస్థులనుంచి మనసబు ఉత్తర్వుప్రకారం పన్నులు వసూలు చేసి సొమ్ము తనవద్దనే ఉంచుకొని గ్రామానికి రాకపోగా వెంకటన్న పోయి వానిని పిలుచుకొని వచ్చి మనసబుకు ఒప్పగించినందున ఒకటవ ముద్దాయికిని, తలారి వెంకటన్నకును వైరము ఏర్పడింది. నేరం జరగటానికి నెల రోజులు ముందు వీరి యిద్దరికిని పొలాలకు నీళ్ళుపెట్టుకొనే సందర్భమున మాటా మాటా వచ్చి తలారి వెంకటన్న ఒకటో ముద్దాయికి కొట్టగా అతడు దీనికి అనుభవిస్తావులే అన్నాడు.

ఒకటో ముద్దాయికి వెంగమ్మ అనే ఉంపుడుగత్తె ఉన్నది. ఈమె రెండో ముద్దాయికి వదినెగారు. ఈమె 1944 నవంబరు 25 న తలారి వెంకటన్న కూతురు పుల్లమ్మను రేన గుడిసెకు పిలుచుకొని పోయి తన్నించుకున్న ఒకటో ముద్దాయికిని పుల్లమ్మకును సంబంధం కలిపింది. ఈ సమాచారం వెంకటన్నకు తెలిసి కుమార్తెను సంతజూటూరు గ్రామానికి పంపివేసినందున ఒకటో ముద్దాయికి ఆగ్రహం కలిగి రెండో ముద్దాయి సాయముతో నవంబరు 30 న వెంకటన్న గుడిసెను తగలబెట్టెనని ప్రాసిక్యూషన్ వారు చెప్పారు.

ముద్దాయిలు నిర్దోషులమని చెప్పుకొన్నారు. గ్రామంలో వారికపవాదంటూ ఉండగా గుడిసెకాలిన మాటవిని అందరితోపాటు తాము తర్వ బోయినామన్నారు.

జిల్లాజడ్జి తీర్పులో ప్రాసిక్యూషన్ సాక్ష్యం నమ్మతగినది కాదన్నారు. గ్రామమునసబు ప్రాసిక్యూషన్‌కు వ్యతిరేకంగా తిరుగుటకుగాను బండిలవొడ్డి రసీదు పుస్తకాలు మార్చినది అనుమానాస్పదంగా ఉన్నదిగాన రివిన్యూవారు దూషవలెనన్నారు. వెంకటన్న నాటిరాత్రే మనసబుకు ఫిర్యాదుద్వారా యివ్వకపోవటము అనుమాన హేతువుగా ఉన్నది. తనకుమార్తెను తరచినాడని వెంకటన్నకు, ఒకటో ముద్దాయిపై ఆగ్రహం కలుగవలసినది ఒకటో ముద్దాయికి వెంకటన్నపై కోపంచ్చే పీలులేదనియు ఎసెసర్లతో జడ్జి ఏకీభవించి ముద్దాయిలను నిర్దోషులుగా భావించి విడిచిపేయవలెనని ఉత్తర్వుచేశారు.

జొన్నలఅమ్మకం శిక్షలు

అప్పీలులో కొట్టివేత

కర్నూలు, జూలై 22: జిల్లాకలెక్టరు ఉత్తర్వులు వ్యతిరేకంగా నందికుంట కొప రస్తుడు చిన్నబుగ్గన్న గారి యెర్ర చెన్నారెడ్డి 1944 జూన్ 22 న 2100 పళ్లి జొన్నలు ఆత్మకూరు కొపరస్తుడు నదిముల్లా మాబూబ్ సాహెబుకు అమ్మినాడని ఎడిషనల్ ఫస్టక్లాస్ మేజిస్ట్రేటు ఉభయులకు రూ. రు. 200 లు జరిమానా విధించగా జిల్లాకోర్టుకు అప్పీలు చేసుకున్నారు. కలెక్టరు ఉత్తర్వు తమకు తెలియదని, గ్రామంలో వెల్లడికాలేదని అపీలుదారులు తెలుపుకున్నారు. కలెక్టరు ఉత్తర్వు టాంటాం ద్వారా వెల్లడైనట్లు బుజువుకాలేదనియు, కలెక్టరు నియమించిన వారికే ధరకలు విక్రయించాలన్న ఉత్తర్వు అమలులో లేదనియు భావిస్తూ జిల్లా సెషన్సు జడ్జి ఆర్. శివరామకృష్ణన్ గారు జులుమానా శిక్ష రద్దుచేస్తు, జులుమానా చెల్లిన యెడల వాపసు చేయవలెనని ఉత్తర్వు చేశారు.

ఉపాధ్యాయుని విషయమై రాయబారము

నంద్యాల, జూలై 21: నంద్యాల పురసంఘ ప్రత్యేక సమావేశము చైర్మన్ యెలిశెట్టి కొండయ్యశెట్టిగారి అధ్యక్షతన 18 న జరిగినది. మ్యునిసిపల్ మహమ్మదన్ హైస్కూలు ప్రధానోపాధ్యాయుని నియామకమును గురించి మద్రాసు ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి వద్దకు, చాన్సిలర్ నున్న, బాబాఖాన్ షిరానిగారును, మరి ముగ్గురును రాయబారం పోవలెనని తీర్మానించారు. 1944-45 సాలీనా నివేదికను ఆమోదించారు.

ఎంజినీరింగ్ మెడికల్ కాలేజీలు

రెండూ అనంతపురంలో పెట్టాలి

అనంతపురం, జులై 23: శ్రీమాన్ పప్పూరు రామాచార్యులవారి అధ్యక్షతన అనంతపురం విద్యార్థి కాంగ్రెసు వారు బహిరంగసభచేశారు. పౌరులు, విద్యార్థులు వందలాది సభకు వచ్చారు.

విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షుడు డి. అశ్వత్థప్పగారు ప్రతిపాదించగా విద్యార్థి ఫెడరేషన్ ఆర్గనైజరు బలపరచిన యీ తీర్మానము సభవారు ఆమోదించారు.

తీర్మానము

వృత్తి విద్యాలయములన్ని దక్షిణదేశంలోనో లేక ఉత్తర సర్కారులలోనో స్థాపించుటా, ఈ ప్రాంతముల విద్యార్థులకు ప్రవేశ మిచ్చుటలో న్యాయము చేయడం లేదు. కనుక జిల్లాలకు తగినంత ప్రాతినిధ్యం నిర్ణయించి అంతమంది విద్యార్థులను తప్పక చేర్చుకొనేలాగు చూడవలెనని సర్కారువారిని ఈ సభవారు కోరుచున్నారు. ఈ సీమలో స్థాపిస్తామన్న ఎంజినీరింగు కాలేజీని వెంటనే అనంతపురంలో స్థాపించవలెననిన్నీ, మెడికలు కాలేజీలు ఉత్తర సర్కార్లలోనూ, దక్షిణదేశంలోను ఉన్నవి కనుక ఇక్కడనే మరొక మెడికలు కాలేజి కూడా పెట్టవలెననిన్నీ యీ సభవారు కోరుతున్నారు.

కాంగ్రెస్‌ను బలపరచండి

అనంతరం కల్లూరు సుబ్బరావు గారు వేజెల్ ప్రస్తావనను గురించి, కాంగ్రెసు నైఖరిని గురించి సవిస్తరంగా ఉపన్యసించారు. కాంగ్రెసు శక్తి క్షీణించలేదనియు కాంగ్రెసువారితో రాజీపడిన గాని గత్యంతరం లేదనియు బ్రిటిషు సర్కారు గ్రహించి సీమలు పరిపాలన యావత్తు ప్రజలపరం చేయ బూనుట కాంగ్రెసు త్యాగఫలమే. కాని మనలోని వారే కలసిరాకపోవుట విచిత్రము - కాంగ్రెసు వారు సిమ్లాసభలో చూపిన ఉదారవైఖరి లోకస్తుతి పాత్రమై గౌరవము తెచ్చినది. ప్రజలును పార్టీలును విభేదములు మాని కాంగ్రెసును సర్వదా బలపరచవలెనని కల్లూరు సుబ్బరావుగారు ఉపన్యసించారు.

కె. యస్. రాఘవాచార్యులుగారును, సభాధ్యక్షుడును కాంగ్రెసు ధోరణిని గురించి ఉపన్యసించి ప్రజలు నిరాశచెందపనిలేదన్నారు.

మ్యునిసిపాలిటీ అశ్రద్ధ

కర్నూలుబస్‌యజమానుల విజ్ఞాపన

కర్నూలు, జులై 22: ఈ జిల్లా కలెక్టరుకు కర్నూలు బస్సు యజమానులు మ్యునిసిపాలిటీవారి అశ్రద్ధను తెలుపుచూ విజ్ఞాపన పంపుకున్నారు: కర్నూలులోకి వచ్చిపోవు బస్సులనుంచి నిత్యము మూడు అణాల వంతున మ్యునిసిపాలిటీవారు సుంకం వసూలు చేస్తున్నారుగాని రెండు సంవత్సరాలైనా వేసవిలోను, వర్షకాలంలోను బస్సులకుగాని, బస్సు నౌకర్లకుగాని, ప్రయాణీకులకుగాని ఏమీ వసతి కల్పించలేదు. బస్సుస్టాండు రోడ్డు మరమ్మతులు చేయలేదు. వర్షకాలంలో అరడంతా నీరునిలిచి ఉంటుందని ఎన్నిసార్లు తెలిపినా ఏమిచేయలేదు. కలెక్టరును దర్శించి స్వయంగా ఇవన్నీ తెలుపుకుంటామని బస్ యజమానులు విజ్ఞాపనలో తెలుపుకున్నారు.

రాష్ట్ర స్వాస్థ్యం

జూన్ 30 పర్యంతివారంలో చెన్నరాజధానిలో కలరా, మశూచి, ప్లేగు వ్యాధులనుంచి 177 మంది కాలంచేశారు. కలరా గుంటూరు, బళ్ళారి జిల్లాలలోను, మశూచి చెంగల్పట్టు, విశాఖ, మలబారు; కడప, పశ్చిమగోదావరి జిల్లాలలోను; ప్లేగు ఆకస్మిక పోళ్ళగా కోయంబత్తూరు, నీలగిరి, అనంతపురం జిల్లాలలోనుఉన్నవి.

వ్యాధి	సోకినవారు	చావులు
కలరా	193	103
మశూచి	428	69
ప్లేగు	4	5

జులై 7 పర్యంతివారంలో క. మ. ప్లేగ్ వ్యాధులవలన రాష్ట్రంలో 159 మంది కాలం చేశారు. గుంటూరు, కర్నూలు, నెల్లూరు జిల్లాలలో కలరాయున్ను; విశాఖ, గోదావరి, తంజావూరు, మధుర, చిత్తూరు జిల్లాలలో మశూచియున్ను; సేలం, కోయంబత్తూరు, నీలగిరి జిల్లాలలో ప్లేగున్నూ ఉన్నవి.

వ్యాధి	సోకినవారు	చావులు
కలరా	177	88
మశూచి	472	76
ప్లేగు	6	—

అమృతలూరు కొట్లాటకేసు

తెనాలి, జులై 22: లోగడ జరిగిన అమృతలూరు కొట్లాట బాపనుకేసు తిరిగి వాయిదాపడినది. ఈసారి ఆగస్టు 4 న విచారణ ప్రారంభం కావలసియున్నది.

వంటచెరకు కొరత

నంద్యాల సభాందోళన

నంద్యాల, జూలై 21: వంటచెరకు యీ ఊరిలో నానాటికి దుర్లభమై ప్రజలు నానా యిబ్బందులు పడుతున్నందున అధికార్లు వెంటనే శ్రద్ధచేసి కంట్రోలు రేటుకు కట్టెలు కావలసినన్ని అమ్మించవలసినదనిన్నీ, లేనిచో దురవస్థ మరీ విషమించుననిన్నీ కైప సుబ్రహ్మణ్యశర్మగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో తీర్మానరూపమున నెల్లడించారు.

ఫారెస్టుఊపుల కంట్రాక్టర్లు డిపోలను స్థాపించి ఫరారు రేట్లపు కట్టెలు విక్రయించవలసినదానికిబదులు హెచ్చురేట్లపు ప్రైవేటుగా పర్మిట్లను అమ్ముకొనుచున్నందునే యీ కొరత ఏర్పడినదని సభవారు అభిప్రాయపడి యీవిధముగా కంట్రాక్టర్లు నిబంధనలను ఉల్లంఘించినను అధికార్లు గమనించనందుకు ఖండించినారు. అంతేకాక అడవులనుంచి నంద్యాల 10 మైళ్ల దూరము, కర్నూలు 60 మైళ్ల దూరము ఊరేగా రెండు చోట్లను కట్టెలు ఒకే ధరకు ఖరారుచేయుట న్యాయం కాదు గనుక కర్నూలు రేటుకన్న రూపాయికి మణుగు కట్టెలు నంద్యాలలో ఎక్కువ అమ్మునట్లుగా ఉత్తర్వు చేయించవలసినదని అధికార్లను కోరినారు.

దేశభక్తుని సన్మానించినందుకు సంజాయిషీ

తెనాలి, జులై 22: లోగడ ఈ తాలూకా వలివేరులో దేశభక్త కొండా వేంకటప్పయ్యగారిని సన్మానించి ఊరేగింపు చేసినందుకని కాకా లక్ష్మీనారాయణ మున్నగువారి నుంచి పోలీసువారు సంజాయిషీ తీసుకున్నారు.

ఎక్సైజుఅధికార్లకు దెబ్బలు

ఆదవాని, జులై 21: ఎక్సయిజు ఇన్‌స్పెక్టరుకును, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టరుకును దెబ్బలు తగిలి ఆస్పత్రిలో చేర్పడిమయినట్లు తెలుస్తున్నది. కోసిగిలో దొంగతనంగా కల్లు అమ్ముచున్నారని కోసిగి సమీపం గబిగట్టుగ్రామంలో మొన్న వేకువన పెద్ద దెబ్బలాట జరిగినది. వీరు ఉభయులును అందులో దెబ్బలు తిన్నారు.

ఓటరుల జాబితాలు

ఆక్షేపణలు ఆగస్టు 7 లోగా

కేంద్ర శాసనసభకు మదరాసు నగరం నియోజకవర్గం (ఓటరుల) జాబితా ప్రకటింపబడింది. కార్పొరేషను కమిషనరు దీనికి రిజిస్ట్రేషను ఆఫీసరు. ఆక్షేపణలున్నవారు పేర్లు తీయగోరినా చేర్చ గోరినా ప్రత్యేక ఫారాలమీద దరఖాస్తులు కమిషనరుకి ఆగస్టు 7 వ తేదీలోగా అందేటట్లు పంపాలి. ఆగస్టు 24 తేదీన ఆక్షేపణలు విచారింపబడును. మహమ్మదీయేతర నియోజకవర్గం జాబితా మాత్రమే ప్రకటింపబడింది.

పట్టణ వార్తలు

సుభద్రార్జునీయం

ఆంధ్ర విజ్ఞానసమితివారు తమ పుస్తకభాండాగార సహాయార్థమయి సుభద్రార్జునీయము నాటకమును వి. పి. హాలులో గత ఆదివారంనాడు కడు రమ్యముగ ప్రదర్శించిరి. నటీనటులలో పెక్కండ్రు నటనయే వృత్తిగా లేనివారయ్యును బాగుగ ప్రదర్శించిరి. అర్జున వేషదారి మహాబీరు పింగ్ జాకూరు, ఘటోత్కచ వేషధారి డా॥ ఎన్. వి. సాంబశివరావుగార్లు ప్రత్యేకముగ పేర్కొనదగియున్నారు.

మదరాసులో బస్సులకొరత

మదరాసు నగరంలో జనసంఖ్య హెచ్చిపోయి బస్సులు ట్రాములు చాలక ప్రజలు చాల యిబ్బంది పడుచుండ, ఎన్నిసారులు చెప్పినా ప్రభుత్వంవారు తనచర్య తీసుకోనందున విచారించుచు, వెంటనే బస్సులు, ట్రాముల సంఖ్య ఎక్కువ చేయగోరుచు మునిసిపలు సంఘంలో తీర్మానింప 12 నుంచి కార్పొరేషను సభ్యులు నోటీసు యిచ్చిరి. తీర్మానం ఆగస్టు 7 వ తేదీన చర్చింపబడును.

పూర్ణానందస్వామి పిల్లు

దత్తాత్రేయ మహాపురుషులయిన శ్రీ॥ శ్రీ॥ పూర్ణానంద స్వామిగారి పిల్లను టిన్నవెల్లి పబ్లిక్ రిజిస్ట్రారుగారు రిజిస్టరు చేసిరని వార్త వచ్చినది. ఏడాదిక్రిందట యీ పిల్లు రిజిస్టరు చేయుటకు వచ్చినపుడు సేతూరు జమీందారుగారు ఆక్షేపించినందున, పబ్లిక్ రిజిస్ట్రారుగారు దాని యథార్థత గూర్చి విచారణ జరిపి సంతృప్తి చెంది యిపుడు రిజిస్టరు చేసిరి. ఈ పిల్లులో డి. బ., విశ్వనాథయ్యరు, కొండా కోటయ్య, కె. కృష్ణారావు సేతూరు జమీందారుగారు, వేరొకరు ట్రస్టీల బోర్డుగనుండి మకం పరిపాలించాలని, అందు సేతూరు జమీందారుగారు తప్ప తక్కినవారంతా వంశపారంపర్యంగా ట్రస్టీలుగా నుండాలని, సూచింపబడెను. పిల్లునకు సేతూరు జమీందారుగారు ఆక్షేపించి, కోర్టులో కేసు కూడ దాఖలుచేసిరి.

ఇపుడు మఠాధిపతులుగ నున్న స్వామి విమలానందగారు గూడ అడ్వయిజరీబోర్డు సభ్యులుగ నుండుటకు పిల్లులో అవకాశం గలదు.

మౌలానా అజద్

శ్రీనగర్ జూలై 23 ఆరోగ్యాభివృద్ధికై కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు మౌలానా అబుల్‌కలమ్ ఆజదుగారు కాశ్మీరము నెళ్ల వద్దేశించుచున్నట్లు తెలియుచున్నది.

శ్రీనగర్, జూలై 23: పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు విలాసార్థము డల్లాలోయలో సర్వటింప బయలుదేరి ఖిర్ని. ఆగస్టు 1 తేదిన వారు శ్రీనగర్ తిరిగివచ్చెదరు. అప్పుడు వారికి బహిరంగ సమ్మేళనము సత్కారము జరుగును.

బెల్జియంనుంచి వజ్రములు

ప్రపంచ ఖ్యాతిచెందిన బెల్జియం ఫ్యాక్టరీనుండి శ్రేష్ఠమైన ఒరిజినల్ ఆంట్‌వర్పు సానబట్టిన వజ్రముల పిన్ మెంటుకొరకు యెంతోకాలమునుండి ఆతురతతో యెదురుచూచుచున్నాము. అవి మాకు చేరిన వని తెలియజేయుటకు మిక్కిలి సంతసించుచున్నాము.

అపూర్వమైన యీ సదుపాయము సంపాదనలో మొదటి నగలవర్తకులము మేమే కావున యిదివరకే గావింపబడుచున్న అత్యద్భుతమైన మా సేవకు యిది మరియొక అధ్యాయముగా చేర్చబడగలదు.

మీ కోరిన వజ్రములను తీసికొనుడని మనఃపూర్వకముగ మిమ్ము ఆహ్వానించుచున్నాము. మేము గ్యారంటీ చేయగలము. పోస్టులో వచ్చు జాబులు వెంటనే గమనింపబడును.

బా పా లాల్సు
మదరాసు.



తవ్వుగోల

భారతదేశపు గనులలో నేల అడుగులోతుగా తవ్వుటకైనను, భూమియొక్క పైప్రదేశమును కట్టడములకు తవ్వుటగా చేయుటలో నైనను, తవ్వుగోల గట్టి పని లన్నింటికిని తప్పని సరిగా అవసరమైన సాధనము.

మేము తవ్వుగోలలను ఐదు వేరువేరు సైజులలో తయారుచేయుచున్నాము.

IAC TRADE MARK

ఇవి నక్కని కర్ర పిడులతో సహా సరళంగా చేయబడును.

AGRICO TOOLS
అగ్రికో పనిముట్లు

మద్రాసు ప్రెసిడెన్సీకి డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు వి. కనకయ్యశెట్టి అండ్ కో., 105, వైనియప్పనాయక్ వీధి. మద్రాసు.
మెసర్సు ఎం. సరళోలి అండ్ కో., 10. నెంబుదాస్ వీధి. మద్రాసు.

ది తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్.
(అగ్రికో డిపార్టుమెంటు), గోల్‌మూరి, జామిషెడ్‌పూరు బిహారు.

కృష్ణా పుష్కరాల సందర్భమున బెజవాడలో మా 37, 38 ప్రదర్శనశాలలను దర్శించండి.

వేణి: సమస్త తలవ్యాధులను నివారించి, తలవెంట్రుకలకు అందముగా, దట్టముగా, పొడుగుగా పెంచును.

మోహన్ అమ్లా హెయిర్ ఆయిల్: శాస్త్రయుక్తముగా తయారు చేయబడినది. చెడకను చలవపరచి, దీర్ఘమైన కేశములను పెంపొందించుటలో సాటిలేని తైలము.

మోహన్ కోకోలాల్: శిరోజములవృద్ధి, సౌందర్యానికి శాస్త్రీయమైన పద్ధతులతో చేయబడిన నారికేళ తైలము.

మోహన్ పరిమళ అమృదము: సౌందర్యవంతమైన, ఆకర్షణీయమైన శిరోజములు, నిగనిగలాడుతూ పట్టు వెంట్రుకలు ఉపయోగించుట వలన పెరుగును.

మోహన్ పౌడర్: ముఖమునందు మొటిమలు, మచ్చలు లేకుండా చేసి ముఖలావణ్యముగ పెంపొందించును.

మోహన్ సిరా: వ్రాయుటకు మచ్చుటగా నుండును.

సోల్ డిస్ట్రిబ్యూటర్సు:
మోహన్ కెమికల్ వర్క్సు (Regd)
బెజవాడ.

కావలెను

మద్రాసు ప్రెసిడెన్సీలో సబ్ ఆఫీసుల పోస్టాఫీసు మెంట్లకు మెట్రికులు, నాన్ మెట్రికులు కావలెను. వివరములకు:- The Indo-Finance & Transportation Corporation, Delhi

అమ్మకము

భీమవరంతాలూకా శృంగవృక్షం లో పనిచేయుచున్న రామకృష్ణా రైసు మిల్ పూర్తిసామాను, షెడ్డుతోసహా అమ్మివేయబడును.

2. చేలు పేపరు గ్లేజింగు మిషన్ డెమ్మీ సైజు మంచి ఆర్డరులో యున్నది అమ్మివేయబడును. వివరములకు:

జంపన జానకిరామరాజు,
శివరావుపేట, భీమవరం.

టెండరు నోటీసు

మద్రాసు కార్పొరేషను

ట్రిప్లికేన్, 35 వ డివిజనుందలి గజపతి బాలాజీచెట్టిలో ఒకారులకు నివేశనము నిర్మించుటకుగాను టెండర్లు కవిమానరుగారిచే ది 3-8-45 శుక్రవారం సాయంత్రం 3 గంటలవరకును తీసికొనబడును.

టెండరు ఫారములు, స్పెసిఫికేషనులు, ప్లాన్లువగైరా పెట్టు 1కి రు 5 లు చెల్లించి కార్పొరేషను ఇంజనీరుగారివద్దనుంచి పొందవచ్చును.

బయానా క్రింద రు 250 లు కార్పొరేషను ట్రెజరీలో చెల్లించి సదరు రసీదును ప్రతి టెండరుతోను పంపవలెను. టెండర్లు తెరచునపుడు ఎట్టి రొక్కముగాని, చెక్కుగాని అడ్జస్టుమెంటుగాని ఒప్పుకొనబడదు.

ఇతరమైన వివరములు ఏవిగాని మద్రాసు కార్పొరేషను ఇంజనీరుగారివద్దనుంచి బడయవచ్చును.

రిప్పన్ బిల్డింగ్సు 23-7-45 } జె.పి.యల్. మెనాయ్ కమీషనరు.

పుట్టు గ్రుడ్డికి తప్ప

సిల్వర్ ఐడ్రాప్సు (రిజిస్టర్డు) అన్నిరకముల కంటిజబ్బులకును అమృతమగు మందు. కండ్లకలక, మెయోషియా కంటిలోపువ్వు, కాటరాక్ట్, చత్వారము, మెచ్యులా, పర్సులెంట్ మొదలైన వాటినన్నిటిని నూటికి నూరు సయముచేయును. సాధారణ పటుత్వము గలది. చిన్నది రు. 2/4-లు. పెద్దది రు. 4/-. ప్రత్యేక పటుత్వముకలది రు. 10/-. పోస్టేజి అదనము. ప్రతిచోటను ఏజంట్లురావలెను.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: 2(2-57)
J. GRANDSON & CO., (A. P.)
Head Office:—Amritsar,

కడుపు నొప్పికి గురిగాకుము

కడుపునొప్పిచే బాధపడుచున్న యెడల, అధిక పులుపుచే ఆ బాధ మిక్కుటమగు వరకు ఆలసింపక తక్షణమే నివారించును.

మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరును సేవించుడు

ఈ పొడి కడుపునొప్పిని పోగొట్టి, అన్నాశయమందలి పులుపును, పుండును రూపుమాపును. ఇది నాలుగు విధములుగా పని చేయును. (1) ఎక్కువగా నున్న పులుపును హరించును (2) గాలిని, పిత్తమును పోగొట్టును. (3) మంటబెట్టెడి కడుపులోపలి భాగమును ఉపశమింపచేసి, పూర్తిగా నయముచేయును. (4) జీర్ణశక్తిని తగ్గించు విష బీజములను నిర్మూలించును. ఈ మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్ వైద్యశాస్త్ర నిపుణులచే ఆమోదించబడి పేరొందినది.

సీసాలలోను మరియు ప్రత్యేకముగా చుట్టియుంచబడిన మోతాదు పొట్లములు గల అట్టపెట్టెలలోను దొరకును.

హెచ్చరిక!

దొరకరకపు మందులను కొనకుము. ప్రతి ప్యాకెట్ మీద నుండు లేబుల్ మార్కు యున్నూ, అలెక్స్ సి. మెక్లీన్ సంతకమును గమనించుము.

PREPARED ACCORDING TO A SPECIALLY SELECTED FORMULA
MACLEAN Brand Stomach Powder
Alex. C. Maclean

గుడిసె తగలబెట్టిన నేరం

ముద్దాయిల విడుదల

కర్నూలు, జూలై 22: నంద్యాల తాలూకా లింగాపురం గ్రామతలారి వెంకటన్న సుడిసెకు ఆ గ్రామస్థులు తేలుసు మహానంది, బోయి చిన్నవీరణ్ణ అనువారు యిద్దరు నిప్పుపెట్టినందున సుడిసెకాలిరు. 200 ల నష్టం తలారికి కలిగిందని ఐ. పి. సి. 436 సెక్షన్ ప్రకారం పెట్టిన కేసు జిల్లా సెషన్సు జడ్జి ఆర్. శివరామకృష్ణన్ గారు విచారించి 20 న తీర్పుచెప్పుతూ ముద్దాయిలు ఇద్దరును నిర్దోషులని విడిచివేశారు.

ప్రాసిక్యూషన్ వారు యీ విధంగా నేరారోపణ కావించినారు: తలారి వెంకటన్నకును, రెండో ముద్దాయి బోయి చిన్నవీరణ్ణకును వైరము యీనాటిది కాదు, 1939 నుంచి ఉన్నది. 1944 ప్రారంభంలో ఒకటో ముద్దాయి తేలుసు మహానంది తలారిగా పనిచేసినపుడు నారాయణపురం గ్రామస్థులనుంచి మునసబు ఉత్తర్వుప్రకారం పన్నులు వసూలు చేసి సొమ్ము తనవద్దనే ఉంచుకొని గ్రామానికి రాకపోగా వెంకటన్న పోయి వానిని నిలుదుకొని వచ్చి మునసబుకు ఒప్పగించినందున ఒకటవ ముద్దాయిని, తలారి వెంకటన్నకును వైరము ఏర్పడింది. నేరం జరగటానికి నెల రోజులు ముందు వీరి యిద్దరికిని పొలాలకు నీళ్ళుపెట్టుకొనే సందర్భమున మాటా మాటా వచ్చి తలారి వెంకటన్న ఒకటో ముద్దాయిని కొట్టగా అతడు దీనికి అనుభవిస్తావులే అన్నాడు.

ఒకటో ముద్దాయికి వెంగమ్మ అనే ఉంపుడుగత్తె ఉన్నది. ఈమె రెండో ముద్దాయికి వదినెగారు. ఈమె 1944 నవంబరు 25 న తలారి వెంకటన్న కూతురు పుల్లమ్మను తన సుడిసెకు పిలుచుకొని పోయి తన్నుంచుకున్న ఒకటో ముద్దాయికిని పుల్లమ్మకును సంబంధం కలిసింది. ఈ సమాచారం వెంకటన్నకు తెలిసి కుమార్తెను సంతజాటూరు గ్రామానికి పంపివేసినందున ఒకటో ముద్దాయికి ఆగ్రహం కలిగి రెండో ముద్దాయి సాయముతో నవంబరు 30 న వెంకటన్న సుడిసెను తగలబెట్టెనని ప్రాసిక్యూషన్ వారు చెప్పారు.

ముద్దాయిలు నిర్దోషులమని చెప్పుకొన్నారు. గ్రామంలో హరికథవింటూ ఉండగా సుడిసెకాలిన మాటవిని అందరితోపాటు తామూ తిరిగి పోయినామన్నారు.

జిల్లాజడ్జి తీర్పులో ప్రాసిక్యూషన్ సాక్ష్యం నమ్మతగినది కాదన్నారు. గ్రామమునసబు ప్రాసిక్యూషన్‌కు వ్యతిరేకంగా తిరుగుటకుగాను బండిలవొడ్డి రసీదు పుస్తకాలు మార్చినది అనుమానాస్పదంగా ఉన్నదిగాన రివిన్యూవారు చూడవలెనన్నారు. వెంకటన్న నాటిరాత్రే మునసబుకు ఫిర్యాదుద్వారా యివ్వకపోవటము అనుమాన హేతువుగా ఉన్నది. తనకుమారైను తరచినాడని వెంకటన్నకు ఒకటో ముద్దాయిపై ఆగ్రహం కలుగవలసినది ఒకటో ముద్దాయి వెంకటన్నపై కోపంవచ్చే వీలులేదనియు ఎవెవర్లతో జడ్జి ఏకీభవించి ముద్దాయిలను నిర్దోషులుగా భావించి విడిచివేయవలెనని ఉత్తర్వు చేశారు.

జొన్నలఅమ్మకం శిక్షలు

అప్పీలులో కొట్టివేత

కర్నూలు, జూలై 22: జిల్లాకలెక్టరు ఉత్తర్వులు వ్యతిరేకంగా నందికుంట కొండ రస్తుడు చిన్నబుగ్గన్నగారి యెర్రచెన్నారెడ్డి 1944 జూన్ 22 న 2100 పళ్లకొన్నలు అత్మకూరు కొపరస్తుడు నరిముల్లా బాబాబీ సాహెబుకు అమ్మినానని ఎడిషనల్ స్పెషల్ మేజిస్ట్రేటు ఉత్తరులకు రూ 200 లు జరిమానా విధించగా జిల్లాకోర్టుకు అప్పీలు చేసుకున్నారు. కలెక్టరు ఉత్తర్వు తమకు తెలియదని, గ్రామంలో వెల్లడికాలేదని అపీలుదారులు తెలుపుకున్నారు. కలెక్టరు ఉత్తర్వు టాంటాం ద్వారా వెల్లడైనట్లు బుజువుకాలేదనియు, కలెక్టరు నియమించిన వారికే పరుకులు విక్రయించాలన్న ఉత్తర్వు అమలులో లేదనియు భావిస్తూ జిల్లా సెషన్సు జడ్జి ఆర్. శివరామకృష్ణన్ గారు జులాయినాశిక్ష రద్దుచేస్తూ, జులాయినా శిక్షగల యెడల వారును చేయవలెనని ఉత్తర్వు చేశారు.

ఉపాధ్యాయుని విషయమై రాయబారము

నంద్యాల, జూలై 21: నంద్యాల పురసంఘ ప్రత్యేక సమావేశము వైస్ చైర్మన్ యెలిశెట్టి జోయయ్యశెట్టిగారి అధ్యక్షతన 18 న జరిగినది. మ్యునిసిపల్ మహమ్మదన్ హైస్కూలు ప్రధానోపాధ్యాయుని విషయం ఎక్కడను నరించి మద్రాసు ప్రభుత్వ విద్యాశాఖ వారు వ్రాసిన పత్రము, కౌన్సిలర్లకున్న, దాదాఖాన్ సిరానిగారును, మరి కొన్నిటను రాయబారం పోవలెనని తీర్మానించారు. 1944-45 పాలీనా నివేదికను ఆమోదించారు.

ఎంజినీరింగ్ మెడికల్ కాలేజీలు

రెండూ అనంతపురంలో పెట్టాలి

అనంతపురం, జూలై 23: శ్రీమాన్ పుల్లూరు రామాచార్యులవారి అధ్యక్షతన ఆనంతపురం విద్యార్థి కాంగ్రెసు వారు బహిరంగసభచేశారు. పౌరులు, విద్యార్థులు వందలాది సభకు వచ్చారు.

విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షుడు డి. ఆశ్వత్థప్పగారు ప్రతి పాదించగా విద్యార్థి ఫెడరేషన్ ఆర్గనైజరు బులపరచిన యీ తీర్మానము సభవారు ఆమోదించారు.

తీర్మానము

వృత్తి విద్యాలయములన్ని దక్షిణదేశంలోనో లేక ఉత్తర సర్కారులలోనో స్థాపించుచూ, ఈ ప్రాంతములు విద్యార్థులకు ప్రవేశ మిచ్చుటలో న్యాయము చేయడం లేదు. కనుక జిల్లాలకు తగినంత ప్రాతినిధ్యం నిర్ణయించి అంతేమంది విద్యార్థులను తప్పక చేర్చుకొనేలాగు చూడవలెనని సర్కారు వారిని ఈ సభవారు కోరుచున్నారు. ఈ సీమలో స్థాపిస్తామన్న ఎంజినీరింగు కాలేజీని వెంటనే ఆనంతపురంలో స్థాపించవలెననిన్నీ, మెడికలు కాలేజీలు ఉత్తర సర్కార్లలోను, దక్షిణదేశంలోను ఉన్నవి కనుక ఇక్కడనే మరొక మెడికలు కాలేజి కూడా పెట్టవలెననిన్నీ యీ సభవారు కోరుచున్నారు.

కాంగ్రెస్‌ను బలపరచండి

అనంతరం కల్లూరు సుబ్బరావు గారు వేజెల్ ప్రస్తావనను గురించి, కాంగ్రెసు వైఖరిని గురించి సవిస్తరంగా ఉపన్యసించారు. కాంగ్రెసు శక్తి క్షీణించలేదనియు కాంగ్రెసువారితో రాజీపడిన గాని గత్యంతరం లేదనియు బ్రిటిషు సర్కారు గ్రహించి నిలిచి పరిపాలన యావత్తు ప్రజలపరం చేయ బూనుట కాంగ్రెసు త్యాగఫలమే. కాని మనలోని వారే కలహరాక పోవుట విచిత్రము - కాంగ్రెసు వారు నిర్మాణభేదంలో చూపిన ఉదారవైఖరి లోకస్తుతి పాత్రమై గౌరవము తెచ్చినది. ప్రజలును పార్టీలును విభేదములు మాని కాంగ్రెసును సర్వథా బలపరచవలెనని కల్లూరు సుబ్బరావుగారు ఉపన్యసించారు.

కె. యస్. రాఘవాచార్యులుగారును, సభాధ్యక్షులును కాంగ్రెసు ధోరణిని గురించి ఉపన్యసించి ప్రజలు నిరాశచెందవలసిలేదన్నారు.

మ్యునిసిపాలిటీ అశ్రద్ధ

కర్నూలుబస్‌యజమానుల విజ్ఞాపన

కర్నూలు, జూలై 22: ఈ జిల్లా కలెక్టరుకు కర్నూలు బస్సు యజమానులు మ్యునిసిపాలిటీవారి అశ్రద్ధను తెలుపుచూ విజ్ఞాపన పంపుకున్నారు: కర్నూలులోకి వచ్చిపోవు బస్సులనుంచి నిత్యము మూడు అణాల వంతున మ్యునిసిపాలిటీవారు సుంకం వసూలు చేస్తున్నారుగాని రెండు సంవత్సరాలైనా పెద్దులోను, వర్షకాలంలోను బస్సులకుగాని, బస్సు సౌకర్యమునకుగాని, ప్రయాణీకులకుగాని ఏవిధ వసతి కల్పించలేదు. బస్సుస్టాండు రోడ్డు మరమ్మతులు చేయలేదు. వర్షకాలంలో అదంతా నీరునిలిచి ఉంటుందని ఎన్నిసార్లు తెలిపినా ఏమీచేయలేదు. కలెక్టరు సుదర్శించి స్వయంగా ఇవన్నీ తెలుపుకుంటూ మని బస్ యజమానులు విజ్ఞాపనలో తెలుపుకున్నారు.

రాష్ట్ర స్వాస్థ్యం

జూన్ 30 పర్యంతివారంలో చెన్నరాజధానిలో కలరా, మశూచి, ప్లేగు వ్యాధులవలన 177 మంది కాలంచేశారు, కలరా గుంటూరు, బళ్లారి జిల్లాలలోను, మశూచి చెంగల్పట్టు, విశాఖ, మలబారు; కడప, పశ్చిమగోదావరి జిల్లాలలోను; ప్లేగు ఆకస్మికపోళ్ళేగా కోయంబత్తూరు, నీలగిరి, అనంతపురం జిల్లాలలోనుఉన్నవి.

వ్యాధి	పోకినవారు	చావులు
కలరా	193	103
మశూచి	428	69
ప్లేగు	4	5

జూలై 7 పర్యంతివారంలో క. మ. ప్లే. వ్యాధులవలన రాష్ట్రంలో 159 మంది కాలం చేశారు. గుంటూరు, కర్నూలు, నెల్లూరు జిల్లాలలో కలరాయున్న; విశాఖ, గోదావరి, రంజాపూరు, మధుర, చిత్తూరు జిల్లాలలో మశూచియున్న; సేలం, కోయంబత్తూరు, నీలగిరి జిల్లాలలో ప్లేగున్నూ ఉన్నవి.

వ్యాధి	పోకినవారు	చావులు
కలరా	177	83
మశూచి	472	76
ప్లేగు	6	—

అమృతలూరు కొట్లాటకేసు

తెనాలి, జూలై 22: లోగడ జరిగిన అమృతలూరు కొట్లాట బాదరుకేసు తిరిగి వాయిదాపడినది. ఈపారి ఆగస్టు 4 న విచారణ ప్రారంభం కావలసియున్నది.

వంటచెరకు కొరత

నంద్యాల సభాందోళన

నంద్యాల, జూలై 21: వంటచెరకు యీ ఊరిలో నానాటికి దుర్లభమై ప్రజలు నానా యిబ్బందులు పడుచున్నందున అధికార్లు వెంటనే శ్రద్ధచేసి కంట్రోలు రేటుకు కట్టెలు కావలసినన్ని అమ్మించవలసినదనిన్నీ, లేనిచో దురవస్థ మరీ విషమించునన్నీ పైన బ్రహ్మాణ్యశర్మగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో తీర్మానరూపమున నెల్లడించారు.

ఫారెస్టుకూలుల కంట్రాక్టర్లు డిపోలను స్థాపించి ఖరారు రేట్లపై కట్టెలు విక్రయించవలసినదానికిబదులు హెచ్చు రేట్లపై ప్రైవేటుగా పర్మిట్లను అమ్ముకొనుచున్నందునే యీ కొరత ఏర్పడినదని సభవారు అభిప్రాయపడి యీవిధముగా కంట్రాక్టర్లు నిబంధనలను ఉల్లంఘించినను అధికార్లు గమనించనందుకు ఖండించినారు. అంతేకాక అనవులనుంచి నంద్యాల 10 మైళ్ల దూరము, కర్నూలు 60 మైళ్ల దూరము ఉండగా రెండు రోట్లకు కట్టెలు ఒకే ఖరరు ఖరారుచేయుట న్యాయం కాదు గనుక కర్నూలు రేటుకన్న రూపాయికి మణుగు కట్టెలు నంద్యాలలో ఎక్కువ అమ్ముటట్లుగా ఉత్తర్వు చేయించవలసినదని అధికార్లను కోరినారు.

దేశభక్తుని సన్మానించి సందుకు సంజాయిషీ

తెనాలి, జూలై 22: లోగడ ఈ తాలూకా వలివేరులో దేశభక్త కొండా వేంకటప్పయ్యగారిని సన్మానించి ఊరేగింపు చేసినందుకని కాతా లక్ష్మీనారాయణ మున్నగువారి నుంచి పోలీసువారు సంజాయిషీ తీసుకున్నారు.

ఎక్సైజుఅధికార్లకు దెబ్బలు

అదవాని, జూలై 21: ఎక్సైజు ఇన్‌స్పెక్టరును, అసిస్టెంటు ఇన్‌స్పెక్టరును దెబ్బలు తగిలి ఆస్పత్రిలో చేర్చినట్లు తెలుస్తున్నది. కోనగిలో దొంగతనంగా కల్లు అమ్ముచున్నారని కోటిగి సమీపం గనిగట్టు గ్రామంలో మొన్న వేకువన పెద్ద దెబ్బలాట జరిగినది. వీరు ఉభయులును అందులో దెబ్బలు తిన్నారు.

ఓటరుల జాబితాలు

అక్షేపణలు ఆగస్టు 7 లోగా

కేంద్ర శాసనసభకు మదరాసు నగరం నియోజకవర్గం (ఓటరుల) జాబితా ప్రకటింపబడింది. కార్పొరేషను కమిషనరు దీనికి రిజిస్ట్రేషను ఆఫీసరు. ఆక్షేపణలున్నవారు పేర్లు తీయగోరినా చేర్చ గోరినా ప్రత్యేక ఫారాలమీద దరఖాస్తులు కమిషనరుకి ఆగస్టు 7 వ తేదీలోగా అందేటట్లు పంపాలి. ఆగస్టు 24 తేదీన ఆక్షేపణలు విచారింపబడును. మహమ్మదీయేతర నియోజకవర్గం జాబితా మాత్రమే ప్రకటింపబడింది.

పట్టణ వార్తలు

సుభద్రాస్థనీయం

ఆంధ్ర విద్యానిలయసమితివారు తమ పుస్తకభాండాగార సహాయార్థమయి సుభద్రాస్థనీయము నాటకమును బి. పి. హాలులో గత ఆదివారంనాడు కడు రమ్యముగ ప్రదర్శించిరి. నటీనటులలో పెక్కండ్రు నటనయే వృత్తిగా లేనివారయ్యును బాగుగ ప్రదర్శించిరి. అర్జున వేషధారి మహనీయ సింగ్ తాకూరు, ఘటోత్కచ వేషధారి డా॥ ఎస్. వి. సాంబశివరావుగార్లు ప్రత్యేకముగ పేర్కొనదగియున్నారు.

మదరాసులో బస్సులకొరత

మదరాసు నగరంలో జనసంఖ్య హెచ్చిపోయి బస్సులు ట్రాములు చాలక ప్రజలు బాలు యిబ్బంది పడుచుండ, ఎన్నిసారులు చెప్పినా ప్రభుత్వంవారు తగుచర్య తీసుకోనందున విచారించుచు, వెంటనే బస్సులు, ట్రాముల సంఖ్య ఎక్కువ చేయగోరుచు మునిసిపలు సంఘంలో తీర్మానింప 12 మంది కార్పొరేషను సభ్యులు నోటీసు యిచ్చిరి. తీర్మానం ఆగస్టు 7 వ తేదీన చర్చింపబడును.

మౌనానందస్వామి పిల్లు

పత్రాధ్యేయ మతాధిపతులయిన శ్రీ॥ శ్రీ॥ మౌనానంద స్వామిగారి పిల్లుకు చిన్నపెద్దిసెటు రిజిస్ట్రారుగారు రిజిస్టరు చేసిన వార్త వచ్చినది. ఏమాదిరిండట యీ పిల్లు రిజిస్టరు చేయుటకు వచ్చినపుడు సేతూరు జమీందారుగారు ఆక్షేపించినందున, సబ్ రిజిస్ట్రారుగారు దాని యథార్థత గూర్చి విచారణ జరిపి సంతృప్తి కలిగి యిప్పుడు రిజిస్టరు చేసిరి. ఈ పిల్లులో సి. బ., విశ్వనాథయ్యరు, కొండా కోటయ్య, క. కృష్ణరావు సేతూరు జమీందారుగారు, వేరొకరు ట్రస్టీల బోర్డుగనుండి మఠం పరిపాలించాలని, అందు సేతూరు జమీందారుగారు తప్ప తక్కినవారంతా వంశపారంపర్యంగా ట్రస్టీలుగా నుండాలని, సూచింపబడెను. పిల్లునకు సేతూరు జమీందారుగారు ఆక్షేపించి, కోర్టులో కేసు కూడ వాజ్యంచేసిరి.

ఇప్పుడు మతాధిపతులగు నన్న స్వామి వివేకానందగారు సూపర్ అస్యయిజరీబోర్డు సభ్యులుగ నుండుటకు పిల్లులో అవకాశం గలదు.

మౌలానా అజాద్

త్రివేండ్రం జూలై 23 ఆరోగ్యాభివృద్ధికై కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు మౌలానా అబుల్‌కలామ్ ఆజాదుగారు కాశ్మీరము వెళ్లనుద్దేశించుచున్నట్లు తెలియుచున్నది.

త్రివేండ్రం, జూలై 23: ఇండియా జనరల్ సెక్రటరీగారు మిలాకార్థము ట్రస్టులోయలో పర్యటింప బయలుదేరి వెళ్లిరి. ఆగస్టు 1 దేదీన వారు త్రివేండ్రం తిరిగివచ్చెదరు. అప్పుడు వారికి బహిరంగ సత్కారము జరుగును.

బెల్జియంనుంచి వజ్రములు

ప్రపంచ ఖ్యాతిచెందిన బెల్జియం ఫ్యాక్టరీనుండి శ్రేష్ఠమైన ఒరిజినల్ ఆంటోవర్పు సానబట్టిన వజ్రములు సేల్ మెంటుకొరకు మొంతోకాలమునుండి ఆతురతతో యెదురుచూచుచున్నాము. అవి మాకు చేరిన వని తెలియజేయుటకు మిక్కిలి సంతసించుచున్నాము.

అపూర్వమైన యీ సదుపాయము నొసగుటలో మొదటి సగలవర్తకులము మేమే కావున యిదినరకే గావింపబడుచున్న అత్యద్భుతమైన మా సేవకు యిది మరియొక అధ్యాయముగా చేర్చబడగలదు.

మీ కోరిన వజ్రములను తీసికొండని మనఃపూర్వకముగ మిమ్ము ఆహ్వానించుచున్నాము. మేము గ్యారంటీ చేయగలము. పోస్టులో వచ్చు జాబులు వెంటనే గమనింపబడును.

బా పా లా ల్సు
మదరాసు.



తవ్వుగోల

భారతదేశపు గనులలో నేల అడుగున లోతుగా తవ్వుటకైనను, భూమియొక్క పైప్రదేశమును కట్టెకుములకు తవరుగా చేయుటలోనైనను, తవ్వుగోల గట్టి పని లన్నింటికిని తప్పనిసరిగా అవసరమైన సాధనము.

మేము తవ్వుగోలలను ఐదు పేరు పేరు పైభాగాలలో తయారుచేయుచున్నాము.

ISI TRADE MARK

ఇవి నక్కని కర్రతనులతో కలిపి పటిష్ఠంగా చేయబడును.

AGRICO TOOLS
అగ్రికో పనిముట్లు

మద్రాసు ప్రెసిడెన్సీకి డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు వి. కనకయ్యశెట్టి అండ్ కో., 105, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు.
మెసర్సు ఎం. సుబ్బరాయి అండ్ కో., 10, వెంబుదాస్ వీధి, మద్రాసు.

ది లాలా ఎనస్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్.
(అగ్రికో డిపార్టుమెంటు), గోల్‌మూరి, మద్రాసు ప్రచురింపబడినది.

కృష్ణా పుష్కరాల సందర్భమున బెజవాడలో మా 37, 38 ప్రదర్శనశాలలను దర్శించండి.

వేణి: సమస్త తలవ్యాధులను నివారించి, తలవెంట్రుకలకు అందముగా, దట్టముగా, పొడవుగా పెంచును.

మోహన్ ఆమ్లా హెయిర్ ఆయిల్: శాస్త్రయుక్తముగా తయారు చేయబడినది. పెదవులను మృదువుగా, దీర్ఘమైన కేశములను పెంపొందించుటలో సాటిలేని తైలము.

మోహన్ కోకోలాల్: శిశుజనులకు వృద్ధి, పుష్టి కలిగించు శాస్త్రీయమైన పదార్థములతో చేయబడిన నారికేళ తైలము.

మోహన్ పరిమళ అముదము: పొందవ్యయంతమైన, ఆకర్షణీయమైన శిరోజములు, నిగనిగలాడుచూ పట్టుకొనుటకు ఉపయోగించుట వలన పెరుగును.

మోహన్ పౌడర్: ముఖమునందు మొటిమలు, మచ్చలు లేకుండా చేసి ముఖలావణ్యమును పెంపొందించును.

మోహన్ సిరా: గ్రాయుటకు మృదువుగా నుండును.

సోల్ డిస్ట్రిబ్యూటర్సు:
మోహన్ కెమికల్ వర్క్సు (Regd)
బెజవాడ.



చాకలి మళ్లీ పాడు చేశాడు!

—అన్నిటికీ ధరలు మండిపోతున్నయి

మరి యీ విధంగా వాడిని చేయటం సాగనిస్తారా. మీ బుట్టు గుల్లచేస్తారు. బాగా ఆలోచించండి—యిప్పటి ధరలతో—వాడు చింపే బట్టలను మరల కొనాలంటే ఎంత అవుతుందో! బట్టలు చెడగొట్టటానికి వాడు అవలంభించే పద్ధతులను యిక మీదటు సాగనివ్వకూడదండీ. అవి కేవలం మనకు నష్టమైనవి—యిప్పుడు ఆ పద్ధతులు అనవసరంటాను. ఎందుచేతనంటారా—సన్‌లైటు "సబ్బు-రక్షణ" విధానంతో దుస్తులను చాలాబాగా పుండేటట్లు పుతుక్కొనవచ్చును. ఇది చాల సులువైన మార్గం—బండకేసి బాదటం, గట్టిగాకొట్టటం—యిటువంటివేమీ అక్కరలేదు. సన్‌లైటుయొక్క స్వతసిద్ధమైన సురుగు బట్టల మురికిని తొలగించి, చాకలాడికంటె యెక్కువ తెల్లగాను, శుభ్రంగాను చేస్తుంది—పైగా ఒక్కనూలు పోగుకూడా చెడగొట్టదు. ఈ స్వల్ప విషయములను మీ పని మనిషికి బోధపరచి, అన్ని దుస్తులు ఇంటిపద్ధ సన్‌లైటులో పుతుక్కోటంవల్ల చక్కగా బట్టలను చాలకాలము మన్నునట్లు చేసుకొని డబ్బుకూడా ఆదాచేసుకుంటూ వుండవచ్చు.

మీ పనివాడికి సన్‌లైటు "సబ్బు-రక్షణ" విధము నేర్పండి



1. గుడ్డలను బాగా తడపండి. 2. తరువాత సబ్బు బట్టను పట్టించండి. మరి మురికిగావున్నచోట సన్‌లైటు బాగాపట్టించవలెను. 3. సబ్బు బట్టలకు బాగా అంటనివ్వండి. రాతికేసినాని కర్రతోగాని బాదవద్దు. సన్‌లైటుయొక్క స్వతసిద్ధమైన సురుగు మురికి సంతటిని పట్టుకునుండి వదల్చును. 4. మురికి అంతయు పోయేటట్లు బట్టలను బాగా పుసుకుండి, బాగా మురికిగావున్న బట్టను ఇంకొకసారి సబ్బు పట్టించుట అవసరము.

సన్‌లైటు సబ్బు బట్టలను కాపాడును

B-70/160 TC
LEVER BROTHERS (INDIA) LIMITED

N.F.a/te-2

"గృహాధి కారిణిచేయు ఎన్నిక"

నగలకూ, మంచి దుస్తులకూ ఉండవలసినస్థానం ఉండనే ఉంటుంది, సందేహం లేదు, కాని తెలివితేటలు గల భార్య తన జీవితంమీద గాని, తనకు దఖలుపరచినట్టిగాని ఎండో మెంటు పాలిసీని కోరుకుంటుంది. ఏమంటే, ఇందువల్ల ఆమె తన బిడ్డలవిషయంలోనూ వాళ్లతండ్రివిషయంలోకూడ శ్రద్ధగా జాగ్రత్తి చేసుకొని, తమ భవిష్యదుపదిష్టులు చెయ్యగలుగుతుంది.

ఇందునుగురించి మీరు మరిచ్చదుంటి ఇంకా తెలుసుకొనుటకు

నేషనల్ ఇన్షూరెన్సు కంపెనీ లిమిటెడ్
7, కౌన్సిల్ హౌస్ స్ట్రీటు, కలకత్తా.

మదరాసు బ్రాంచి: నేషనల్ ఇన్షూరెన్స్ బిల్డింగు, 362, చైనాబజారురోడ్డు, ఎస్ప్లనేడ్. మరి ఆఫీసులు: బెంగుళూరు మరియు మధుర.

రౌద్రసమ్మతమైన ఆకృతిగల దంతముల ప్రతిభాగము అందుకోగలది.

పరిశుభ్రమైన కుచ్చులతో చేయబడి ప్రశస్తమైన ఆంకర్ గ్రిప్‌తో బంధించబడినది. ఆర్యన్ టూత్ బ్రష్ దీర్ఘకాలము మన్నుచు మన్నగలదు.

ఆర్యన్ టూత్ బ్రష్

సోల్ సెల్లింగ్ ఏజంట్సు:
కలాపి స్టోర్సు,
స్వదేశీమార్కెటు, బొంబాయి 2. ATB. 2.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ప్రకటన

తిరుత్తనిలో ఆడికృత్తిక

యుద్ధపుచే ఏర్పడిన పరిస్థితులవలన ఆగస్టు 1, 7 తేదీల మధ్య తిరుత్తనిలో జరుగు పైన ఉత్సవము సందర్భమున యం. అండ్ యస్. యం. రైల్వేవారు ఎట్టి ప్రత్యేక బండ్లనుగాని జేయుటలేదనుకు చింతించుచున్నారు. మరియు టికెట్టు రుసుములలో ఎట్టి తగ్గింపు గాని యివ్వలేరు.

అన్ని రైళ్లలోను స్థలము పూర్తిగా నిండియున్నది. గనుక ఈ ఉత్సవమునకు రైలుమీద ప్రయాణముచేయరాదని ప్రజలకు గట్టిగా సలహా ఇవ్వబడినది.

ద్రాక్షపండ్లలోని మహత్తర గుణమేకాక చేదు మరియు లోహ లవణములు చేరియున్నవి

ప్రాచీనకాలమునుండియు ద్రాక్షారసము శక్తివర్ధక టానిక్ అని పేరుగాంచినది. దీనియందలి గుణమే "నియోగ్రాపా"లో ఇమిడియున్నది. ఇనుము, చేదు, మరియు లోహ లవణములు సులభముగా జీర్ణమగు పరిమాణములో కలుపబడియున్నవి. మందబుద్ధిగల శక్తినిండదని నత్తమును అభివృద్ధిచేయును.

"నియోగ్రాపా"లో పాషాణముగాని, హానికరమగు లేదా అలవాటును మాలికలుగాని, వుద్రేకించు వస్తువులుగాని లేవు.

నియో గ్రాపా

22 ఔన్సుల సీసాలో అన్నిచోట్ల లభించగలదు. వెల రు 5-8-0

బిల్లా లేబొరేటరీల తయారీవు

సేల్స్ ఆఫీసు: 64, పధూరియా మార్కెట్ స్ట్రీట్, కలకత్తా.
మదరాసు బ్రాంచిఆఫీసు కోల్ డిస్ట్రిబ్యూటర్లు:—వాడా లండ్ కో., 86, రైతుబజారు, పాడ్కిటౌన్, మదరాసు.

వినుకొండ హైస్కూలు

డిస్కస్ ఆరంభోత్సవము చేసినాడు

బెజవాడ, జూలై 24: గుంటూరుజిల్లా వినుకొండ తాలూకా గ్రామములో నూతనముగా స్థాపించిన మెమోరియల్ స్టాతాం హైస్కూలును మద్రాసు సివిల్ సప్లయిస్ కమీషనరు ఆరంభోత్సవ సమయములో నూతన పాఠానికి పునాది రాయి వేస్తూ కీర్తిశేషుడయిన మెమోరియల్ స్టాతాం ఈ రాజధానిలో ప్రయివేటు సెకండరి విద్యకూ బాలికల విద్యకూ ఎంతో పాటుపడినాడని పొగడినాడు.

జిల్లాబోర్డు అధ్యక్షులు పాములపాటి వెంకటకృష్ణయ్యచౌదరి హైస్కూలు ఆరంభోత్సవము చేయమని డిస్కస్‌ను కోరుతూ కీర్తిశేషుడయిన స్టాతాం ఈ రాష్ట్రములో విద్యావ్యాప్తికి ఎంతో కృషి చేసినాడని కొనియాడినారు.

డిస్కస్ ఉపన్యసిస్తూ కీర్తిశేషుడయిన స్టాతాం తన మిత్రుడనిన్నీ ఆయనచేత పాఠశాలను స్థాపించి ఆ పాఠశాల ఆరంభోత్సవానికి తనను ఆహ్వానించినందుకు కృష్ణయ్యచౌదరిగారికి తన కృతజ్ఞతను తెలియజేసినాడు. స్టాతాం తల పెట్టిన ప్రణాళికలో ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాపద్ధతి చాలా ముఖ్యము అయిందని నిన్నీ, ఎలిమెంటరి విద్యావిధానానికి ఇంకా ఎన్నో పథకములు వేసినాడనిన్నీ చెప్పినాడు.

వినుకొండ గ్రామానికి ఆనుకొని తొమ్మిది ఎకరాల భూమిలో హైస్కూలు భవనాలను నిర్మించదలచినారు.

మెండరు నోటీసు

సౌత్ ఇండియన్ రైల్వే

నూర్జీ రాళ్లు (Nurjee Slabs)

31-8-46 వరకు సప్లయిచేయుటకు టెండర్లు తిరుచునాపల్లి సౌత్ ఇండియన్ రైల్వే చీఫ్ ఇంజనీరుగారిచే ది 15-8-45 సాయంత్రం 3 గంటల వరకును తీసికొనబడును.

టెండరుఫారములు, ఫారము 15 రు 2/-లు చొప్పున చీఫ్ ఇంజనీరుగారివద్ద నుంచి పొందవచ్చును. ఏ పరిస్థితులలోగాని మొత్తము వాపసు యివ్వబడదు.

కావలెను

అనకాపల్లి మ్యూనిసిపల్ హయ్యర్ ఎలిమెంటరీ స్కూలులోని విద్యార్థులకు పేముపని నేర్పు టీచరు Rattan Work Instructor) 20-½-24-2/2-30 స్కేలులో 1714 Edn ది 27-7-1939 గవర్నమెంటు ఆర్డరు ననుసరించి యోగ్యతల్ను, వయస్సు కులము దరఖాస్తులలో వ్రాసి యీ ఆఫీసుకు 31-7-45 తేదీలోగా పంపవలెను.

మ్యూనిసిపల్ ఆఫీసు, అనకాపల్లి, తే 15-7-1945 — జె. మోహనరావు, కమీషనరు.

బర్మా కాందిశీకులు

ముందు బర్మా వెళ్లవలసిన వారి జాబితా తయారు చేస్తున్నారు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, జూలై 24: భారతదేశానికి తిరిగివచ్చిన బర్మా కాందిశీకులలో ఎవరిని ముందు బర్మాకు పంపించవలెనో ఒక జాబితా తయారుచెయ్యవలసిందిగా బర్మాలోని భారతఏజెంటు కార్యదర్శిని భారతప్రభుత్వంవారు నియమించారు. 100 కి మారు పాళ్లు బర్మాలో ఆస్తులు, గలవారినీ ముందు పంపిస్తారు. కుటుంబాలు అక్కడ వదిలివచ్చినవారినిగూడా అంత ప్రభావలుగానే చూస్తారు. అయితే వృత్తిప్రవీణులు, కార్మికుల సందర్భంలో చిక్కు వచ్చేట్లుంది. పారిశ్రామిక కార్మికులనికన్న పాకిస్థానం లేదు, వణిజులకన్న వైశ్యులంలేదు మంచు తీసుకువెళ్లటానికి భారతప్రభుత్వం కుతూహలపడవచ్చు. ఈ విషయమై త్వరలోనే బర్మాప్రభుత్వంతో సంప్రదింపులు జరగవచ్చు.

కార్మికులు

బర్మాకావల భారత కార్మికసహాయం కావలిస్తే, వారి భాగ్యత యూపస్తూ ఆ దేశమే వహించాలనీ, ఇండియాలో వారికి ఎల్లాంటిహక్కులూ సౌకర్యాలు ఉన్నాయో అవన్నీ వారి కివ్వాలనీ వచ్చిన ప్రతిపాదనను ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు.

మలయాకు భారత ప్రతినిధి

న్యూఢిల్లీ, జూలై 23: మలయాలో భారత ప్రతినిధిని ఉంచటానికి భారత ప్రభుత్వంవారు తీర్మానించారు. బర్మా, సింహళదేశాల్లో ఉన్న భారతప్రతినిధి హోదాలోనే అతనికీ ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగంలో ఇప్పుడు ఉన్నవారినే ఈ ఉద్యోగానికి పంపిస్తారనుకుంటున్నారు. స్వ.వి.

రాష్ట్రాలలో స్వపరిపాలనావకాశాలు

ఎడింబరా, జూలై 23: "దిస్కాట్సుమాన్" అనే పత్రిక సంపాదకీయ వ్యాసములో వేవెల్ ప్రభువు ఆగస్టుమాసారంభములో రాష్ట్రీయ గవర్నరుల సమావేశము ఏర్పాటుచేస్తున్నాడనీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కవున్సిల్ సభ్యులను సమకూర్చే విషయములో ఆయన ప్రతిపాదనలు భగ్నము అయిపోయినందువల్ల రాష్ట్రాలలో ప్రజాప్రభుత్వము ఏర్పాటుచేయడానికి ఏమయినా అవకాశములున్నవా అని చూస్తున్నాడని ఊహించవచ్చునని వ్రాసినది.

ఆ స్కాట్సుమన్ పత్రిక ఇంకా ఇట్లా వ్రాసి ఉంది. రాష్ట్రీయ స్వాతంత్ర్యప్రభుత్వాలు యథాప్రకారము రాజ్యనిర్వహణము చేయవలెనని వేవెల్ ప్రభువు ఉద్దేశించి ఉండవచ్చును. కమ్యునల్ తేగాయిదాలను గురించి కానీ కాంగ్రెసు అల్లరులను గురించి కానీ చర్చించదలచుకోలేదనిన్నీ అనుకోవచ్చును. సిమ్లాసమావేశము పోయినందుకు జవాబుగా కాంగ్రెసు రాష్ట్రాలలో ప్రభుత్వాన్ని నెలకొల్పదలచుకోలేదు, అనిన్నీ తెలుస్తున్నది. సంగతి సందర్భాలు చూస్తే యథాప్రకారముగా ముసల్మానులూ హిందువులూ కలహించేట్లుగానే ఉంది. ఇది సాకుచేసుకొని బ్రిటిషువారు రాజ్యనిర్వహణానికి విగ్రహపద్ధతినే అవలంబిస్తున్నారని రుజువుచేస్తుంది.

త్వరలో బీహారునందు జైయిలు విడుదలలు

పాట్నా, జూలై 23: బీహారులో చాల మంది రాజకీయ ఖయిదీలు, డిటినియూలు త్వరలో విడుదల గావింపబడెదరు. ఈ విడుదలలు క్రమేపి జరుగును. ఇప్పుడు బీహారులో చాల మంది రాజకీయ ఖయిదీలు గాక 800 మంది రాజకీయ డిటినియూలు గూడ వున్నారు. అ. ప్రె.

అస్సాంరాష్ట్ర స్థితి

ఆజాద్‌కు బార్డోలాయి ఉత్తరము

గౌహతి, జులై 21: అస్సాం లెజిస్లేటివ్ ఎసెంబ్లీలో కాంగ్రెసుపార్టీ నాయకుడు గోపీనాథ్ బార్డోలాయి అస్సాం రాష్ట్రములో పార్లమెంటరి కార్యక్రమాన్నీ స్థితిగతులనూ నిరూపిస్తూ కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబుల్‌కలాం ఆజాదుకు ఉత్తరము వ్రాసినట్లు తెలుస్తూ ఉన్నది.

అస్సాంరాష్ట్ర కాంగ్రెస్ కమిటి సమావేశం

గౌహతి, జులై 21: అస్సాం రాష్ట్రీయ కాంగ్రెసు కమిటివారు మహమ్మద్ తాయిబుల్లా అధ్యక్షతను ఆగస్టు తొమ్మిదో తేదీన సమాగంగలో సమావేశము అవుతారు. ఇప్పటికి కాంగ్రెసు కమిటివారు సమావేశమై మూడు సంవత్సరాలు అయినది: దేశములో స్థితిగతులను గురించిన్నీ నిర్మాణ కార్యక్రమాన్ని గురించిన్నీ కాంగ్రెసుసంస్థను అభివృద్ధి చేయడాన్ని గురించిన్నీ సమావేశములో చర్చిస్తారు

అస్సాం రాష్ట్రీయ కాంగ్రెసు వర్కింగ్ కమిటీవారు నవగంగ గ్రామములో ఒక రోజు ముందుగా అనగా ఆగస్టు ఎనిమిదవ తేదీన సమావేశము అవుతారు.

సరిహద్దు రాష్ట్రములో జిన్నా ఆటసాగదు

పాట్నా, జూలై 23: సరిహద్దురాష్ట్రములో అధికసంఖ్యాక స్థానములైనను సరే లేదా యితరుల సహాయము లేకుండ లీగువారు తమంతటతాము ప్రభుత్వము నేర్పరుచుటకు వీలైనన్ని స్థానములైనను సరే ఆక్రమింపవలసినదని "కాంగ్రెస్ వర్కింగు కమిటీ మాజీసభ్యులు డా॥ సయ్యద్ మహమ్మద్‌గారు జిన్నాగారిని సవాలుచేశారు. రాజకీయపరిస్థితుల విషయమై అభిప్రాయము తెలుపవలసినదని కోరిన విద్యార్థులతో ప్రసంగించుచు డా॥ సయ్యద్ మహమ్మద్‌గారు ఈ సవాలు చేసిరి. "ఈ సరిహద్దు రాష్ట్రీయులందలి ఎల్లుచొక్కాలవారు మంచికట్టు దిట్టములు కల సంస్థకింద యేకమై యుండుటచే రాబోవు ఎన్నికలలో వారు లీగును ప్రతిఘటించి తీవ్రముగా పోరాడెదరని విశ్వసించుచున్నాను. పంజాబులో కూడా యూనియనిస్టు పార్టీవారు ఉత్సాహంతో ఎన్నికలకు సన్నాహములు గావింప నారంభించిరి. లీగుతో తీవ్రంగా పోరాడి సమస్యను అణచియుంటారో చేల్చుకొనుటకు వారు సంసిద్ధులై యున్నారు. లీగు అభ్యర్థులు మైనారిటీ రాష్ట్రములలో జయించిన యెడల వారికి ప్రయోజనమేమియు వుండబోదు. ఎందువల్ల నన్నగా పాకిస్థానుకు హృదయప్రాయమైన ప్రాంతము లీగును వదలిపెట్టి నెట్లను' అని డా॥ సయ్యద్ మహమ్మద్‌గారు చెప్పిరి.

నోటీసు

ఇండియన్ బ్యాంక్ లి॥

అనుమతిపొందినమూలధనం	రు 1,00,00,000
చందావేసిన మూలధనం	రు 60,00,000
చెల్లించిన మూలధనం	రు 33,66,622
రిజర్వుఫండు	రు 35,00,000

మెంబర్లకు నోటీసు

బ్యాంకు మెంబర్లకు యింకుమూలమున తెలియపరచునదేమనగా, 1 మొదలు 20,000 వరకు సంఖ్యగల (రెండు సంఖ్యలు సహా) రు 60/-ల చెల్లించబడిన 20,000 షేర్లకున్ను, 20,001 మొదలు 48,000 వరకు సంఖ్యలుగల (రెండుసంఖ్యలుసహా) రు 30లు చెల్లించబడిన షేర్లకున్ను షేరు 1 కి రు 5 ల వంతున కాల్‌ధనము కోరుచు 1945 జులై 21 వ తేదీన జరిగిన మీటింగులో పరిపాలకవర్గమువారు ఒక తీర్మానమును ప్యాసు చేసియున్నారు. షేరుహోల్డర్లకు కాల్‌ధనము నోటీసులు త్వరలోనే జారీ చేయబడును. కాల్‌ధనమును 1945 ఆగస్టు 30 వ తేదీగాని అంతకులోగా గాని చెల్లింపవలెను.

షేరు 1-కి రు 150/-ల ప్రీమియముమీద పూర్తిగా చెల్లించబడిన రు100/-లవి, 12,000 షేర్లు1945ఆగస్టు 4 తేదీ తరువాత జారీచేయుటకు బ్యాంకుపరిపాలకవర్గమువారు వుద్దేశించియున్నారు. ఈ షేర్లు, 1945 ఆగస్టు 4 తేదీ వ్యాపారము ముగింపుసమయమునకు బ్యాంకు పుస్తకములో షేర్లు సమోదాయున్న మెంబర్లకు వారి హోల్డింగులనుబట్టి యివ్వబడును. ఈ షేర్లువారికి ఆఫరుచేయుచు 1945 ఆగస్టు 25 వ తేదీనగాని అంతకుముందుగాగాని ఒక సర్క్యులరు జారీ చేయబడును. ఈ షేర్ల యిస్యూకు సంబంధించినమరతులు నిబంధనలు, మెంబర్లకు పంపబడు సర్క్యులరులో వివరింపబడును.

మెంబర్లుగాని తదితరులుగాని బ్యాంకు షేర్లను కలిగియుండి, అవి యింకను రిజిష్టరు చేయబడకపోయినయెడల, అట్టి షేర్లను ట్రాన్సఫరు రిజిస్ట్రేషను నిమిత్తమై 1945 ఆగస్టు 4 వ తేదీలోగా యీ బ్యాంకుకు చేరులాగున పంపవలసినదని అట్టివారిని కోరడమైనది. అందువల్ల ట్రాన్సఫరులరిజిస్ట్రేషను సకాలములో చేయబడి, దానిమూలముగా వారు పైన వుద్దేశించిన షేర్లను తీసికొనుటకు హక్కు కలిగియుందురు.

1945 సం॥ ఆగస్టు 4 తేదీ వ్యాపారము ముగింపుసమయమునకు బ్యాంకు రిజిష్టరులో షేర్లు సమోదాయున్న మెంబర్లకు, 1945 జూన్‌తో అంతమైన అర్ధసంవత్సరమునకు, సాలుకు 10% వంతున యింటరెం డివిడెండున్నూ, సాలుకు 2% వంతున బోనసున్ను చెల్లించుటకు గూడ డైరెక్టర్లు వుద్దేశించియున్నారు.

1945 ఆగస్టు 6 తేదీ మొదలు 25 తేదీ వరకు(రెండుతేదీలుసహా) బ్యాంకు మెంబర్ల రిజిష్టరు మూసియుంచబడునదనియు, ఆకాల పరిమితిలో షేర్లట్రాన్సఫరు రిజిష్టరుచేయబడదనియు, యింటుమాలనున్న తెలియపరచబడినది. (బోర్డువారి అనుమతి)

ఎన్. గోపాల అయ్యర్,
మద్రాసు, కార్యదర్శి.
ది 23-7-1945.

మరి: పైన తెలిపిన క్రొత్తషేర్లను జారీ చేయుటకు 91-వ భారతదేశరక్షణ నిబంధన క్రింద, కేంద్ర ప్రభుత్వమువారి అనుమతి పొందవలసినది. ఈ అంగీకారము యిచ్చుటలో, ఏ స్కీములయొక్క ఆర్థికసౌష్ఠవమునుగురించిగాని, దీనివిషయమైచేసిన స్టేటుమెంటులయొక్కయు చెల్లించిన అభిప్రాయములయొక్కయు యదార్థతనుగురించిగాని యిండియా గవర్నమెంటువారు యేలాటి బాధ్యతను వహించుటలేదని స్పష్టముగా తెలిసికొనవలసియున్నది.

మదరాసు రేడియో

జూలై 27 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30. మ॥ 2-30 వి. మీనాక్షి. మ॥ 1-0 మహిళా మండలి. మ॥ 2-10; సా॥ 7-15 టి. యస్. త్యాగరాజన్. సా॥ 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం. సా॥ 5-30; రా॥ 8-15 సి.నుబ్బన్న (వీణ) రా॥ 8-0 ప్రజాసాహిత్యపు పరుగులు సిద్ధాంతాలు - ఊహాసౌధాలు (శ్రీ పి. పద్మరాజుచే తెలుగు ప్రసంగం.) రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 7-0 రసతరంగిని, సా॥7-15 గ్రామీయులకై తెలుగులోప్రసారం. రా॥ 9-30 కుంపట్ల సుబ్బరావుచే తెలుగులో శ్రీరామ పట్టాభిషేకం హరికథ.

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 టి. సుబ్రహ్మణ్య దేశికర్ సా॥ 6-0; రా॥ 8-45 పి. యస్. గణేశపిళ్లై (నాగస్వరం) రా॥ 8-0; రా॥ 10-0 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, జూలై 25:

వేరుసెనగ; (531 పౌ॥ రా॥ 1-కి ఎక్సు కోస్తా గిద్దంగులు) క్రాత్తరకం మెషిన్‌పస్సు డిలా ఆఫీసువెల 80 0-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1-కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సుతో నహా) రు. 170-0-0 పెంకాయనూనె 38 పౌనుగల డబ్బా 1-కి 20-12-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0; రెండోరకం కొరడాచేరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది స్టాకులేదు దర్కాస్తు రు 51-6-1 53-0-4.

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు వచ్చిన 1-కి (నిల్లరరర) 54 0-0 పెట్టా బంగారు తులం 78-14-0. పీనువెండి తులము 100-కి (రెడి) 135-12-0 తులం వెండి 1-కి 1-6-6

నూలుధరలు

మధురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదెరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్సు:- నెం. 20½ కంబోడియా (10 పౌ) 11-10-0 40 నెం. కామదేను (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం. కొత్తారి మొదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం. కొచ్చిన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతరరకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతరరకాలు (5 పౌ) రూ. 32-8-0.

తక్కువ ప్రీమియములు అధిక లాభములు

ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్

హెడ్ ఆఫీసు మచిలీపట్టణము—భారత దేశమునందు అంతటను ఆఫీసులు కలవు

అతి తక్కువ వ్యయములు కలిగి 1944 లో వ్యాపారాభివృద్ధిలో రోజు (7.5% మాత్రమే) అతి సమర్థవంతగల అనులోనున్న వ్యాపారము రు. 3 కోట్లు నిర్వహించబడుచున్న మీ మా కంపెనీ ఆస్తులు రు. 63 లక్షలు

విద్య, వివాహము మొదలగు మా ప్రత్యేక స్కీములను గురించి వివరములకు ప్రాయండి. అర్హులైన ఏజంటులకు, ఇన్స్పెక్టర్లకు ఉద్యోగ అవకాశములు గలవు. వివరములకు రాయండి.

బ్రాంచి మేనేజరు, ఆంధ్ర యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్., తంబుచెట్టి వీధి, మదరాసు.

టీ పాత్రలో తుపాను

మీరు మానుకోండి

—ఇండియా భవిష్యత్తుకోసం
—మీ భవిష్యత్తుకోసమున్నూ

వ్యక్తిగతంగా డబ్బు ఖర్చు చెయ్యడం ఎంత మానుకుంటే ప్రజాక్షేమం కోసం ధరలు అంతగా తగ్గి పోవునట్టు చెయ్యడమవుతుంది. చేదవారికి అంత ఎక్కువగా సప్లయిలు అందగలుగునట్టు చెయ్యడమవుతుంది. ఈ రోజులలో కష్టంగా వుండడమే క్షేమము, ఇందులో దేశభక్తికూడవుంది. పాతవాటిని, బాగు చేయించుకున్న వాటిని వాడుకొనడంలో సిగ్గుపడవలసిన దేమీ లేదు.

పొదుపుగా కాలక్షేపం చెయ్యడం అలవాటు చేసుకుంటే యుద్ధముగిసి, ధరలు పడిపోయే సమయానికి, మీ చేత ధనం వుండగలదని ధీమాగా వుండడం అవుతుంది. అంతేకాదు, యుద్ధకాలంలో ఇండియాలో ఆధార చెయ్యబడు ధనాన్ని మీరు వృద్ధి చేస్తున్నారన్న మాట. ఈ విధంగా మిగిలిన ధనంతో శాంతి యేర్పడిన తరువాత యావత్తు దేశమూ పొందగల ప్రయోజనానికి చేయూత ఇస్తున్నారన్న మాట.


పాత బొగ్గాలను దాను చేసుకోండి
చిరిగిన లంచములను మరమత్తు చెయ్యండి


ధరలు ఎక్కువగా వున్నందున మేడలను, భూములను కొనడం మానివెయ్యండి

పూల తోటలకు బదులు కూరగాయల మొక్కల్ని పెంచండి


పాతవంట సామగ్రిని బాగు చేయించి వాడుకోండి


లేజర్లు బ్లేడులు తిరిగి పదును పెట్టండి
ఖర్చు లేకుండా మళ్ళీ ఉపయోగానికి పనికి వస్తాయి


కాలిగా వున్న గదిని
మితవ్యయంతో కొరతను జయించండి.
మీ స్నేహితులకు అద్దెకు యివ్వండి

సాధ్యమైనంతవరకు ఎదికొనవద్దు

ఇండియా ప్రభుత్వపు సమాచారం, బ్రాడ్‌కాస్టింగు శాఖవారి ప్రకటన. AAA 6

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.